18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 22 సెప్టెంబర్ 2024 | పేజీలు 16

















## ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.3లక్షల 40వేలు విరాళాన్ని అందించిన ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** విజయవాడలో సంభవించిన వరదల వల్ల అక్కడ ప్రజలు ఎంత ఇబ్బంది పడ్డారో చూసి చలించిపోయిన హృదయాలు ఎన్నో ఇలాంటి పరిస్థితుల్లో మానవత్వం ఉన్న మనుషులుగా మేమున్నామంటూ రాష్ట్రంలో అనేక మంది ముందుకు వచ్చి వరద బాధితులకు సహాయం చేస్తున్నారు. అందులో భాగంగా రాయదుర్గం నియోజకవర్గం ప్రైవేట్ పాఠశాల అసోసియేషన్ తరపున విజయవాడ వరద బాధితుల కోసం ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు నివాసంలో కలుసుకొని ముఖ్యమంత్రి సహాయ నిధికి మూడు లక్షల 39వేల 617రూపాయల చెక్కును అందించారు. విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కనేకల్ లక్ష రూపాయలు అయోధ్య విద్యాలయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, కనేకల్ 61 వేల 117 రూపాయలు బాల మేధావి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కల్యం గ్రామం రూ.50వేలు ప్రతిభ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, బొమ్మనహాల్ 50 వేల రూపాయలు, లిటిల్ ఏంజెల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కనేకల్లు 25 వేల రూపాయలు, అథావుల్ల ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కనేకల్ 23వేల ఐదు వందల రూపాయలు వాణి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ రాయదుర్గం, 20వేల రూపాయలు క్రీసెంట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ 10వేల రూపాయలు అందించారు. సహృదయంతో వరద బాధితులను ఆదుకోవాలని రాయదుర్గం నియోజకవర్గం ప్రవేట్ పాఠశాల రెస్పాండెంట్ లు కు రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవేట్ పాఠశాలల తాలూకా అధ్యక్షులు ఎం. వన్నూర్ స్వామి కనేకల్ రవికుమార్, ప్రభంజన్ రెడ్డి, శ్రీనివాసులు అతావుల్ల, రామాంజనేయులు ఆయుభ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప మండలంలో ఐదవరోజు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలు 19 గ్రామ పంచాయతీలందు ఐదవ రోజు నిర్వహించడం జరిగింది. ఐదవ రోజు కార్యక్రమంలో ఈఒఆర్డీ మాధవరెడ్డి, పంచాయతి సెక్రటరీ రవికుమార్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఆధ్వర్యంలో ఎస్ డబ్ల్యూ పిసి షెడ్లు క్లీనింగ్, పారిశుద్ధ్యం మరియు దోమల నివారణ కార్యక్రమంలు నిర్వహించడం జరిగింది. గ్రామ ప్రజలకు స్వచ్ఛత పారిశుధ్యం గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ అధికారులు, సఫాయి మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డు నెయ్యి కల్తీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి..

### జనసేన నాయకుల ఆధ్వర్యంలో ర్యాలీ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** తిరుమల లడ్డు తయారుచేసే నూనెలో జంతు కళేబరాల పదార్థాలు ఉండడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోందని.. తక్షణమే శ్రీవారి భక్తుల మనోభావాలను, తిరుమల పవిత్రతను దెబ్బతీసే విధంగా వ్యవహరించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని జనసేన నాయకులు లాల్ స్వామి, వల్లంశెట్టి రమణ డిమాండ్ చేశారు. శనివారం తపవనం సర్కిల్ నుండి క్లాక్ టవర్ మీదుగా శ్రీకంఠం సర్కిల్ వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సుధాకర్, రామాంజనేయులు, లక్ష్మన్న, చలపతి, ముత్యాలు రంగస్వామి డాక్టర్ హరి ఓబులేసు సూరి పాల్గొన్నారు.



## ఎర్రగుడి గ్రామంలో ఘనంగా శ్రీ గిరినాథ స్వామి జలధి పూజ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ఎర్రగుడి గ్రామ ప్రజలకు ఆరాధ దైవమైనశ్రీ గిరినాథప్ప స్వామి జలది పూజ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. స్వామి ఆలయంలో ఉదయం నుంచి స్వామివారి మూలవిరాటకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి స్వామివారి ప్రత్యేకంగా అలంకరించి అనంతరం గ్రామ సమీపంలో ఉన్న పెద్దవంకకు అర్చకులు గ్రామ ప్రజల అక్కడికి వెళ్లి మడుగులోనీ (నీటిలో) అర్చకులు గంగ పూజ చేసి అనంతరం కలశంలో గంగను తీసుకొని అర్చకులు, భక్తులు, గ్రామ ప్రజలు భజనలతో పురవీధుల గుండా గోవింద నామస్మరణతో ఆలయముకు గంగతో కలశము తీసుకొని వచ్చే సమయంలో అర్చకులకు పూనకంపుని భక్తులు కోరుకొనే కోరికలను తీర్చడం కొన్ని సంవత్సరాలుగా వస్తున్న అనవాయతి, సంతానం లేని వారికి, వర్షం కోసం, పంటలు ఎలా పండుతాయో కోరుతారు. కోరిన వారికి కోర్కెలు తీర్చే స్వామిగా ప్రసిద్ధి, ఆలయానికి గంగ కలశముతో చేరుకోనీ ఆలయం చుట్టు ప్రదర్శన చేసి ధ్వజ స్థంభం వద్ద నల్ల రేగడ భూముల్లో సాగు చేసే పంటలు విత్తనాలను రాసులు పోసి ఏ పంట సమృద్ధిగా పంట పండుతుందో రైతులు శ్రీ గిరినాథప్ప స్వామి వారినీ కోరుతారు. వారి కోరిక మేరకు కంది పంట, ధనియాల పంట, పప్పు సెనగ పంటలు సమృద్ధిగా పండుతాయని స్వామివారి ప్రజలకు తెలిపారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం తీర్థ ప్రసాద వినియోగం, అనంతరం రాత్రిభజన కార్యక్రమంతో జల్లిది పూజ కార్యక్రమం ముగియని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## తిరుమల దేవుని ప్రసాదంలో కల్తీ చేసినవారిని కఠినంగా శిక్షించాలి

### - కనేకల్లు విశ్వహిందూ పరిషత్



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కోట్లాది మంది భక్తులు దేశం ఎల్ల మహా పవిత్రంగా ప్రసాదంగా తీసుకుని లడ్డులో కొందరు దుర్మార్గులు కల్తీ చేసి అపవిత్రం చేశారని వీరిని కఠినంగా శిక్షించాలని కనేకల్లు విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేశారు. ఈ సందర్భం గా ర్యాలీగా బయలుదేరి తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహశీల్దార్ ఫణీ కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కనేకల్ విశ్వవిందు పరిషత్ ఉపాధ్యక్షులు దత్త తిప్పేస్వామి మాట్లాడుతూ భారతదేశంలోనే కుల మతాలకు అతీతంగా రాష్ట్రాలకు ప్రాంతాలకు కుల మతాలకు అతీతంగా దర్శించుకుండే ఏకైక భగవానుడు తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వరుడు అన్నారు. మరి కోట్లాదిమంది పూజించే ఆ దేవాలయంలో మహా ప్రసాదంగా స్వీకరించే లడ్డులో జంతువుల అవశేషాలను కలిపారని సాక్షాత్తు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారని అన్నారు. ఇలాంటి దుర్మార్గం మైన చర్యలను విశ్వ విందు పరిషత్ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి దుర్మార్గ చర్యకు పాల్పడిన ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించాలని అలా శిక్షించినప్పుడే ఇలాంటివి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు పునరావృతం కాకుండా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కనేకల్ విశ్వవిందు పరిషత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సివిల్ సర్జన్ (జనరల్)గా బాధ్యతలు తీసుకున్న డాక్టర్ వెంకటస్వామి చౌదరికి శుభాకాంక్షలు తెలిపిన తెదేపా శ్రేణులు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంతో పాటు నియోజకవర్గం నుంచి వచ్చే రోగులకు అందుబాటులో ఉండి, వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తానని డాక్టర్ వెంకట స్వామి చౌదరి అన్నారు. ఉరవకొండ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో డిప్యూటీ సివిల్ సర్జన్ ( జనరల్ )గా శనివారం డాక్టర్ వెంకట స్వామి చౌదరి బాధ్యతలు స్వీకరించి విధుల్లో చేరారు. గతంలో ఉరవకొండ నుంచి నంద్యాల జిల్లా శ్రీశైలం వద్ద సున్నిపెంట వైద్యాధికారిగా అక్కడికి బదిలీపై వెళ్లారు. అప్పటినుంచి ఆయన దీర్ఘకాలిక సెలవులో ఉన్నారు. అయితే అక్కడి నుంచి తిరిగి బదిలీపై ఉరవకొండ 50పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో డిప్యూటీ సివిల్ సర్జన్ గా విధుల్లో చేరారు. కొత్తగా బాధ్యతలు తీసుకున్న డిప్యూటీ సివిల్ సర్జన్ ( జనరల్ ) డాక్టర్ వెంకటస్వామి చౌదరికి తెదేపా నాయకులు, మిత్రులు ప్యారం కేశవానంద, పాతపేట గోవిందు, భువనేశ్వర్ చౌదరి, గోపాల్, రెడ్డిమాసి రవీంద్ర, మహేష్, సత్య రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు రామాంజనేయులు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. విధుల్లో చేరిన డాక్టర్ వెంకటస్వామి చౌదరికి ఆసుపత్రి వైద్యులు, ఆరోగ్య సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.






## పరిసరాల పరిశుభ్రతతో రోగాలు దూరం

### ఐదో రోజు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** దోమల వ్యాప్తి నియంత్రణకు ప్రతి ఒక్కరూ తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దీంతో ఎలాంటి రోగాలు ప్రబలవని మండల పరిషత్ విస్తరణ అధికారి పోసా చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శి రమణ కుమార్ తెలిపారు. శనివారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా ఉరవకొండ మేజర్ గ్రామపంచా యతీ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత పై అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. విస్తరణ అధికారి చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శి రమణ కుమార్, స్వయం సహాయక సంఘాల తో కలిసి మండల పరిషత్ కార్యాలయం నుంచి గడియార స్తంభం వరకు ప్రదర్శన చేపట్టారు. అధికారులు, స్వయం సహాయక సంఘాలు డ్వాక్రా సంఘం సభ్యురాళ్ల ఇంటింటిని సందర్శించి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. దోమల ఉధృతి తో డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా లాంటి విష జ్వరాలు సోకుతాయని, దోమల నియంత్రణకు ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది ప్రకాష్ గౌడ్, వెలుగు సీసీ లు మల్లికార్జున, కాజప్ప, నారాయణస్వామి, ఉరవకొండ 5 సచివాలయాల సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలి

### పాలిటెక్నిక్ కళాశాల ఈఈఈ శాఖ విభాగాధిపతి వై సురేష్ బాబు




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పచ్చ దనంతోనే పర్యావరణ సమతుల్యం సాకా రం అవుతుందని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, వాటిని సంరక్షించి, పచ్చదనాన్ని పెంపొందించాలని ఉరవకొండ పాలిటెక్నిక్ కళాశాల ఈఈఈ శాఖ విభాగాధిపతి వై. సురేష్ బాబు, సివిల్ ఇంజనీర్ శాఖాధిపతి డాక్టర్ ఎన్. సులోచన అన్నారు. మండల పరిధిలోని చిన్న ముష్టూర్ వద్ద ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా కళాశాల బృందం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా అధ్యాపకులు విద్యార్థులతో కలిసి కళాశాల ప్రాంగణంలో సుమారు 50మొక్కలు నాటి వాటికి నీరు పోశారు. ఈ సందర్భంగా వై సురేష్ బాబు మాట్లాడుతూ ఉరవకొండ బ్రాంచి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వారు మొక్కలను ఉచితంగా అందించినట్లు తెలిపారు. అంతేకాకుండా మొక్కల సంరక్షణకు ప్రత్యేక పైప్ లైన్ ఏర్పాటు చేసి, నీటి సరఫరాకు ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. కళాశాల అధ్యాపక బృందం హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు చెప్పారు. చెట్లు ప్రగతికి మెట్లు అని మొక్కలు నాటి వాటిని సంరక్షించి పచ్చదనాన్ని పెంపొందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అధ్యాపకులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె. వెంకటేష్ నాయక్, రాజేష్ కుమార్, కళాశాల అధ్యాపక బృందం ఏపీ ఎస్ ఎస్ డి సి విద్యార్థులు, పాలిటెక్నికల్ విద్యార్థులు పాల్గొన్నారు.





# బాబు బర్త్‌డేకు మీరంతా బ్యానర్లు కట్టాలి

- ఒకటి రెండు కడితే ఒప్పుకోం అందులో నా ఫోటో ఖచ్చితంగా ఉండాలి
- ఒకరిద్దరు బడా నేతలు హుకుం జారీ
- బ్యానర్లు కట్టే స్తోమత లేని కింది స్థాయి కార్యకర్తల్లో ఆందోళన
- కట్టకపోతే ఆ నాయకుడి నుంచి ఇబ్బందులు వస్తాయేమోనని అప్పులు చేసి కడుతున్న వైనం
- టిడిపిలో మళ్లీ మొదలైన విష సంస్కృతి

ధర్మవరం మేజర్ న్యూస్: ధర్మవరంలో కిందిస్థాయి నాయకులు, కార్యకర్తల పై ఒత్తిడి తీసుకొచ్చి భారీ ఎత్తున బ్యానర్లు ఏర్పాటు చేయించే విష సంస్కృతిని టిడిపిలోని ఒకరిద్దరు బడా నేతలు తెరపైకి తేవడంతో కార్యకర్తల్లో ఆందోళన వ్యక్తం చేసేపరిస్థితి ఏర్పడుతోంది. అది అధినాయకుని మెప్పుకోసం అనుకుంటే పప్పులో కాలేసినట్లే . అధినాయకునికి నియోజకవర్గం లోనే కాదు రాష్ట్రం విదేశాల్లో సైతం అభిమానగనం మెండుగా ఉండడంతో ఎటువంటి అతిశయోక్తి లేదు. ధర్మవరం నియోజకవర్గంలో కుటుంబం పట్ల ఎనలేని అభిమానాన్ని కూడ గట్టుకున్నారు. పరిటాల అంటే రాష్ట్రంలో ఓ బ్రాండ్. ఆబ్రాండ్ ని కొందరు తమ స్వార్థానికి ఉపయోగించు కుంటున్నట్లు గత 4 రోజులుగా అక్కడ జరుగుతున్న తంతు చూస్తుంటే అది నిజమే నని తెలుస్తోంది. ధర్మవరం మండలం పట్టణానికి చెందిన ఒకరిద్దరూ నేతలు కిందిస్థాయి నాయకులు కార్యకర్తలకు ఫోన్ చేసి మీరు పరిటాల శ్రీరామ్ బర్త్డే కి బ్యానర్లు కట్టాలంటూ హుకుమ్ జారీ చేస్తున్నారు. బ్యానర్లు కట్టడమే కాదు అందులో నా ఫోటోను మరవద్దు.... నా ఫోటో లేకపోతే బాగుండదు.. ఒక్కొక్కరు నాలుగు నుంచి ఐదు బ్యానర్లు కట్టాలి అందులో నా ఫోటో పైన బాగా కనిపించేలా ఏర్పాటు చేయాలి అంటూ వారిని ఆదేశిస్తున్నారు. దీంతో పార్టీ కోసం ఒక్క రూపాయి ఆశించకుండా కష్టపడి పనిచేశాం . ప్రభుత్వం వచ్చిన ఇప్పటివరకు చిల్లిగవ్వ కూడా ఆదాయం లేదు. అయినా మా నాయకుని కోసం మనస్ఫూర్తిగా బ్యానర్లు కట్టాలనుకున్నాం ఐతే ఇదేమి ఆదేశించడం అంటూ లబోదిబో మనే పరిస్థితి కార్యకర్తల్లో ఏర్పడుతోంది.

### బ్యానర్లలో నా ఫోటో తప్పనిసరిగా ఉండాలి..

హలో.. ఏంపా.. ఎన్ని బ్యానర్లు కడుతున్నావు... అలా కాదు కచ్చితంగా నాలుగైదు బ్యానర్లు శ్రీరామ్ బర్త్డేకి కట్టాలి. అలా కడితే కానీ నీకు గుర్తింపు ఉండదు... ఇంకో విషయం మర్చిపోవద్దు... మీరు కట్టే బ్యాన ర్లలో నా ఫోటో చక్కగా కనిపించాలి అంటూ కార్యకర్తలను అదేశిస్తుండడం తో ఏమి చేయాలో దిక్కు తెలియని పరిస్థితి ఏర్పడుతోంది. అభిమానం కోసం రెండోమూడో బ్యానర్లు కట్టుదామనుకుంటే ఇదేమి దబాయింపు అంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేసే పరిస్థితి వారిలో నెలకొంది.

### ఆర్థిక పరిపుష్టి గల బడా నేతలే కట్టించవచ్చు కదా..

ఆర్థిక పరిపుష్టి గల బడానేతలే బ్యానర్లు కట్టి అందులో కింది భాగాన మా పేర్లు ఫోటో పెడితే మాలాంటి పేద కార్యకర్తలు ఆనంద పడతాము కదా అంటూ కొందరు పరోక్షంగా ప్రశ్నిస్తున్నారు. అలా కాకుండా వారి జేబులో నుంచి డబ్బులు బయటకు తీయకుండా మా.లాంటి వారిని ఇబ్బంది పెట్టడం ఎంతవరకు బావ్యమంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. కాగా గతంలో కూడా కొందరు వ్యక్తులు తమ నాయకునికి బ్యానర్లు ఎక్కువ కట్టాలని డిమాండ్ చేయడం తో కార్యకర్తల సంపాదన అంతా బ్యానర్లు రూపంలో పోగొట్టుకున్నామంటూ అప్పట్లో గగ్గోలు పెట్టినా వారు ఎందరో ఉన్నారు. మళ్ళీ అదే సంస్కృతి ఎక్కడా వస్తుందోనని కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# మేయర్ వసీం ఖబడ్దార్

**మేయర్ ఒక రబ్బర్ స్టాంప్**

**మీ ఐదేళ్ల పాలన అంతా మోసపూరితమే**

**మీరా మా ఎమ్మెల్యే గురించి మాట్లాడేది?**

**మేయర్‌కు తెలుగు యువత నాయకుల స్ట్రాంగ్ కౌంటర్**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డికి.. మేయర్ వసీం ఒక రబ్బర్ స్టాంపు లాంటి వాడని.. ఆయన మా పాలన గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని అనంతపురం జిల్లా తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు పోతుల లక్ష్మీనరసింహులు, టిడిపి క్రిస్టియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాసు, ఇతర నాయకులు అన్నారు. వందరోజుల పాలనతో పాటు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై మేయర్ వసీం చేసిన వ్యాఖ్యల మీద వారు తీవ్రంగా స్పందించారు. గత ఐదేళ్లపాటు మీరంతా ఏమి అభివృద్ధి చేశారో.. ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. అక్కడ జగన్ రెడ్డి ఇక్కడ అనంత వెంకట్రామిరెడ్డి.. కేవలం మాటలు చెబుతూ కాలం గడిపారని విమర్శలు చేశారు. మీకు గతంలో నగర ప్రజలు మంచి పాలన అందించాలని అధికారం కట్టబెడితే, మీ ధనార్జనే ధ్యేయంగా చేసుకున్న ఘనత నీది, మీ అనంత వెంకటరామిరెడ్డిది కదా అని ఎద్దేవా చేశారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అని నిరుద్యోగుల్ని మోసం చేసిన జగన్ రెడ్డి ఎక్కడ... అధికారంలోకి వచ్చిన తొలిరోజే 16 వేల ఉద్యోగాలతో మెగా డీఎస్సీ విడుదల చేసిన చంద్రబాబు ఎక్కడ అని ప్రశ్నించారు. పింఛన్లను 3వేల నుంచి 4 వేలకు పెంచడంతోపాటు 1600 కోట్ల రూపాయలు రైతులకు ఉన్న బకాయిలను ఈ ప్రభుత్వం చెల్లించిందన్నారు. వందరోజుల పాలనపై ప్రజల్లో వస్తున్న స్పందన చూసి ఓర్వలేక ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. మరోసారి ఎమ్మెల్యే దగ్గుపాటి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కచ్చితంగా నగరపాలక సంస్థ కార్యాలయంలోని మీ ఛాంబర్ వద్ద ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో నగరం అభివృద్ధి బాటలో నడుస్తుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు శివకుమార్, సాదిక్ వలి, హరి, శీన, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గొల్లలదొడ్డి అంగన్‌వాడి కేంద్రంలో పౌష్టికాహార మహోత్సవాలు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండలం నాగసముద్రం సెక్టార్ లోని గొల్లలదొడ్డి గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కె షాహిద ఆధ్వర్యంలో పౌష్టికాహార మహోత్సవాలు కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సూపర్వైజర్ మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. చేతులు శుభ్రంగా కడుక్కున్న తర్వాతే ఆహారం తీసుకోవాలని, మనం తినే రోజు ఆహారంలో ఆకుకూరలు, కాయగూరలు, చిరుధాన్యాలు కచ్చితంగా ఉండేలా తీసుకోవాలన్నారు. అనంతరం గర్భవతులకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ షాహిదా, అంగన్వాడి కార్యకర్తలు హేమ రాజ్యలక్ష్మి, ఏఎన్ఎం కృష్ణకుమారి, ఎంఎల్‌హెచ్‌పి శిరీష, ఆశ వర్కర్లు, గొల్లల దొడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం'



తాడిపత్రి మేజర్ న్యూస్ : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజుల్లో ప్రజలకు అందించిన సంక్షేమ పాలనను" ఇది మంచి ప్రభుత్వం" అనే కార్యక్రమంతో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ప్రజలకు వెళ్తున్నారు. ఈ కార్యక్రమాన్ని తాడిపత్రి మండల పరిధిలోని పులి ప్రొద్దుటూరు గ్రామంలో శనివారం నిర్వహించారు. ఇందులో భాగంగా టిడిపి నాయకులు పొలిమేర మురళీమోహన్ రెడ్డి సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అమలుపరిచిన హామీల కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు గ్రామస్థాయి కమిటీ ఏర్పాటు

**గ్రామంలో బాల్య వివాహాల పర్యవేక్షణ, నియంత్రణే లక్ష్యం**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : బాల్య వివాహాలు అధిక జనాభా కు మూలమని, ఆడపిల్లలకు నిర్దేశిత వయస్సులో పెళ్లిళ్లు చేయాలని, బాలవివాహాలు చట్టరీత్యా నేరమని ఆమిద్యాల సర్పంచ్ శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శి కె. మహబూబ్ బాషా తెలిపారు. మండలంలోని ఆమిద్యాల సచివాలయం 1 లో శనివారం సర్పంచ్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనకు గ్రామ కమిటీ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా కమిటీ నిర్వర్తించాల్సిన విధి విధానాల పట్ల సభ్యులకు పంచాయతీ కార్యదర్శి కె. మహబూబ్ బాషా అవగాహన కల్పించారు. గ్రామస్థాయిలో చట్టం, నిబంధనల అమలు పర్యవేక్షణ బాధ్యతగా తీసుకోవాలన్నారు. బాల్య వివాహాలను నిరోధించాలని, బాలల సమస్యలు పరిష్కరించి, వారి హక్కులను పరిరక్షించి వారిలో స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించాలన్నారు. బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలను ప్రజల్లో అవగాహన కలిగించాలని సూచించారు. జరుగుతున్న, జరగబోయే వివాహాలను ఆపి, అధికారుల సమన్వయంతో వారికి పునరావాసం కల్పించడం తమ బాధ్యతగా గుర్తించాలన్నారు. గ్రామాల్లో బాలలు ఆపదలో, నిస్సహాయ స్థితి లో ఉన్నప్పుడు, వారి హక్కులకు భంగం వాటిల్లినప్పుడు కమిటీ బాలల శ్రేయస్సుకు, అభివృద్ధికి, వారి పట్ల పూర్తి రక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి బాల్య వివాహ నిరోధక, పర్యవేక్షణ కమిటీ సభ్యులుగా గ్రామ సర్పంచ్ శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శి కె. మహబూబ్ బాషా, వీఆర్వో రాధమ్మ, ఉన్నత పాఠశాల హెచ్ఎం నాగ మంజుల, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ భార్గవి, డిజిటల్ నాయకులు ఎర్రి స్వామి, గ్రామ సమైక్య సభ్యురాలు భవాని, ఏఎన్ఎం లు కోమల, చాముండేశ్వరి, మహిళల నుంచి సి. గంగమ్మ, అంగన్వాడి నిర్వాహకులు నాగవేణి, పి. రంగమ్మ, ఝాన్సీ, రత్నమ్మ, జి. రంగమ్మ, సచివాలయ మహిళా పోలీసులు పి. పద్మావతి, లక్ష్మి ఎన్నికయ్యారు.

# జీ తెలుగు టీవీ సీరియల్ ప్రోగ్రాం అట్టర్ ఫ్లాప్ !!

**రక్షణ కల్పించడంలో విఫలమైన సిబ్బంది, పోలీసులు**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్** : జీ తెలుగులో ప్రసారమవుతున్న సూర్యకాంతం, ముక్కుపుడికా, జగద్ధాత్రి సీరియల్లకు సంబంధించిన మెగా ఈవెంట్ ప్రోగ్రాం శనివారం సాయంత్రం అట్టర్ ఫ్లాఫ్ అయినది. గుంతకల్ పట్టణంలోనే రైల్వే గ్రౌండ్ లో సీరియల్లకు సంబంధించిన మెగా ఈవెంట్ కార్యక్రమము శనివారం సాయంత్రం నిర్వహించారు. అయితే ఆ ఈవెంట్ కు వెళ్లడానికి ఫ్రీగానే వెళ్లవచ్చు అని చెప్పారు. అనేకమందికి ఎంఐపి వీఐపీ జనరల్ పాసులను ఇచ్చారు. అయితే కార్యక్రమాన్ని తిలకించడానికి లోపలకు వెళ్లేందుకు సీరియల్లకు సంబంధించిన సిబ్బంది మరియు పోలీసులు సరైన మార్గాలను నిర్వహించలేకపోవడంతో అనేకమంది మహిళలు లోపలికి వెళ్లడానికి నానా ఇబ్బందులు పడ్డారు. జనరల్, విఐపి, ఎంఐపి పాసులు అనేకమందితో ఉన్న అందర్నీ రైల్వే గ్రౌండ్ యొక్క ఎంట్రెన్స్ లోనే పాసులను పరిశీలించి వాసులకు సంబంధించిన వేర్వేరు మార్గాలలో లోపల కు అనుమతించాల్సిన సిబ్బంది మరియు పోలీసులు అందర్నీ ప్రోగ్రాం యొక్క స్టేజి దగ్గరకు వదలడంతో అక్కడ నుంచి లోపలకు వెళ్లడానికి తోపులాట జరిగింది. అనేకమంది మహిళలు, చిన్నారులను పిలుచుకుని వచ్చిన తల్లులు అనేక ఇబ్బందులు పడ్డారు. కేవలం కొందరు సిబ్బంది మరియు పోలీసులు వారికి తెలిసిన వారిని మాత్రమే లోపలికి పిలుచుకొని వెళ్లారు. అంతేకాకుండా దొరికినది సందు అని అక్కడ సిబ్బంది మహిళలను ఎక్కడపడితే అక్కడ తాకుతూ ఎలా పడితే అలా దొబ్బుతూ ఓవరాక్షన్ చేశారు. అక్కడకు వచ్చినటువంటి అనేకమంది మహిళలు మీరెక్కడి సిబ్బంది ఎటువంటి రక్షణ కూడా లేకోకుండా ప్రోగ్రామ్ ఎందుకు నిర్వహిస్తున్నాంటు చెబుతూ వెనెక్కి వెళ్లిపోయారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్న హెూబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకీ సేవ అత్యంత వైభవంగా మేళ తాళాలు మం గళ వాయిద్యాల నడుమ వేడుకగా నిర్వహించారు. ఆలయ అధికారి కె విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకా నాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మ యూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే శ్రీ లక్ష్మీనరసిం హస్వామి వారి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు శాస్త్రోప్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి వారి ఉత్సవ మూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిలో కొలువు దీర్చారు. సతీ సమేత శ్రీవారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, తదుపరి స్వామి వారిని ఆలయము చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. తదనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమండపంలో కొలువు ధీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్తజనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండు రావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర సమస్త భక్తజనం పాల్గొన్నారు.

### స్థానిక ఉపాధి అవకాశాలను

## దెబ్బతీస్తే ఊరుకోం..

**రాయలసీమ ఎలక్ట్రికల్ మెకానిక్స్ యూనియన్**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఎక్కడో పొరుగు రాష్ట్రాల నుండి వచ్చి ఇక్కడ స్థానికంగా ఉన్న వారి ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తే ఊరుకునేది లేదని రాయలసీమ ఎలక్ట్రికల్ మెకానిక్స్ యూనియన్ నాయకులు స్పష్టం చేశారు. శనివారం నగరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన వారు వ్యాపార రంగం నుండి మెకానిక్ రంగంలో కూడా అడుగుపెడుతున్నారని, ఇది స్థానికంగా ఉన్న వారి ఉపాధి అవకాశాలను తీవ్రంగా దెబ్బతీస్తోందన్నారు. మెకానిక్ ల కడుపు కొడుతున్న ఇతర రాష్ట్రాల వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనలో తీవ్రతరం చేస్తామని అధ్యక్షులు మల్లయ్య హెచ్చరించారు.

## మంచినీటి సమస్యకు పరీక్ష పరిష్కారం



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి పట్టణ పరిధిలోని 30 వార్డు భగత్ సింగ్ నగర్ లో మంచినీరు దుర్వాసన వస్తున్నాయని శనివారం కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. వెంటనే టిడిపి కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున అక్కడికి చేరుకొని మీరు దుర్వాసన రావడానికి గల కారణాలు పరిశీలించారు. నీటి పరీక్ష కోసం వాటర్ మాన్ పిలిపించి ప్రజల ఎదుట నీటిని పరీక్ష చేయించారు. చేసిన నీటి పరీక్ష తో దుర్వాసన రావడంలేదని ప్రజలకు తెలియజేశారు.

అనంతనగరంలోనే పలుచోట్ల అధునాతన భవంతులు

ఈసారు వారి(కీ)ప్‌ల పేర్లపై అక్రమాస్తుల మళ్లింపు

- రిటైరైనా కొత్త జీవో తెచ్చుకున్నట్లు అందరినీ బుకాయింపు
- ఇది పౌరసరఫరాల శాఖలో ఓ ఉన్నత అధికారి ( రిటైర్డ్) అవినీతి లీలలు




- పదేళ్లకుపైగా పాతుకుపోయి బినామీ టీంతో దోపిడీ
- ప్రతి నెల,ఏడాది మామూళ్లు రూ.కోట్లల్లో

# విశ్రాంతి లేని.. అవిశ్రాంత డాన్!

**అనంతపురం, మేజర్ న్యూస్:**

రుచి మరిగిన చిట్టెలుక తినడమే విధిగా అలవాటు చేసుకుంది. పేద బడుగు బలహీన వర్గాల కడుపు నింపేందుకు సరఫరా అయ్యే సరుకుకు సైతం కన్నం పెట్టిమరీ బొక్కడం మొదలుపెట్టింది. ఏ స్థాయికి చేరుకుందప్ప అంటే ఒకే చోట పదేళ్లకు పైగా పాతుకుపోయి విశ్రాంతి లేని అవిశ్రాంత డాన్ గా అవతారం ఎత్తి బినామీ టీం తో దోపిడీ పర్వం సాగిస్తున్నది. ఆ చిట్టెలుక మెక్కి, మెక్కి, మెక్కి పందికొక్కులా అక్రమాస్తులన్నీ బినామీలైన కీప్‌లపై పెట్టి అదే శాఖలో తనకు విశ్రాంతి లేదు అన్నట్లుగా కొత్త జీవో తెచ్చుకున్నట్లు అక్కడి నుండి వెళ్లకుండా అందరినీ బుకాయిస్తున్నట్లు తెలిసింది. ఏంది ఈ కథ ఎందుకు ఇన్ని ఫిర్యాదులు వస్తున్నాయని "మేజర్ న్యూస్" నిశితంగా ఒక టీం గా పరిశీలన చేయగా... పలు విషయాలు ఇలా వెలుగులోకి వచ్చాయి..

### నలుమూలలకు పాకిన అవినీతి లీలలు!!

కరువు జిల్లా అనంతపురంలో అది కూడా ప్రజలకు అత్యంత ఉపయోగపడే ఆ ప్రభుత్వ శాఖలో ఆ ఉన్నత అధికారి విశ్రాంతిలేని అవిశ్రాంత డాన్ గా తన అవినీతి లీలలు దశ దిశలకు పాకిస్తున్నాడు. ఏ స్థాయికి పాకించాడప్ప అంటే ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా సారు వారిది ఒకే లెక్క అంట తనకు ప్రతినెలా ప్రతి ఏటా వచ్చే వాటిలో ఆ నియోజకవర్గాల సంబంధిత ప్రజా ప్రతినిధులకు వాటాలు ఇస్తాడట. అది కూడా ప్రజలకు దరి చేరాల్సిన సరుకును పక్కదారి పట్టించి మరి. ఇలా సరుకు ఒకటే కాదు సుమీ ఆ శాఖ అనుబంధంగా ప్రజలకు అందాల్సిన ప్రతి దాంట్లోనూ వేలు పెట్టి మరి అక్రమ సొమ్ము వెనకేసుకుంటున్నాడని తెలిసింది. ఈసారు వారికి ఎక్కడెక్కడ నుండి ఏ స్థాయిలో మొత్తాలు అందుతాయి అన్నది మరో కథనంలో వివరిస్తాము. ఈ అవిశ్రాంత ప్రభుత్వ డాన్ ఆస్తులు అనంత నగరంలోని గౌరవ గార్డెన్స్ లో ఒక బంగ్లా, సంగమేశ్వర సర్కిల్లో సాయిబాబా గుడి దగ్గర ఓ బంగ్లా కంటికి కనిపించేవి అయితే కనిపించని ఆస్తులు సార్ వారి "సతీమణులు" పేరున కూడా లెక్కలేనన్ని ఉన్నాయని తెలిసింది. ఆ పౌరసరఫరాల శాఖలో ఈ సారు ఏం చెబితే, ఎంత చెబితే అంతేనని, ఆయనపై స్థాయి ఉన్నతాధికారులు ఎవరైనా ఈ సార్‌కు సలాం కొట్టి గులాం చేయాల్సిందేనన్న పేరు ప్రఖ్యాతులను సొంతం చేసుకుంటున్నాడు విశ్రాంతి లేని అవిశ్రాంత ప్రభుత్వ డాన్. ఇలా ఆయన అవినీతి లీలలు అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా ఒక్కొక్కటి ఇలా వెలుగులోకి వస్తున్నాయి వాటన్నింటినీ "మేజర్ న్యూస్" పాఠకులకు పలు కథనాల రూపంలో వివరించే ప్రయత్నం చేస్తుందనీ తెలియజేస్తున్నాం.

# మాట తప్పుతున్న మార్వాడీలు..








- హెూల్ సేల్ టు రిటైల్.. రిటైల్ టు సర్వీసింగ్...
- స్థానిక మొబైల్ వ్యాపారులను రెచ్చగొడుతున్న వైనం...
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానిక వ్యాపారులు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

ఎక్కడ రాజస్థాన్ నుండి వలస వచ్చిన మార్వాడీలు పెరిగి పెరిగి వటుడింతై అన్నచందంగా స్థానిక వ్యాపారులను రోడ్ల పాలు చేసే స్థాయికి ఎదిగిపోయారు. ముఖ్యంగా మొబైల్ రంగంలో కొందరు మార్వాడీలు వ్యవహరిస్తున్న తీరు తీవ్ర ఆక్షేపణీయంగా ఉంది. స్థానిక వ్యాపారులు, మార్వాడీల మధ్య గతంలో కుదిరిన ఒప్పందాన్ని లెక్కచేయకుండా కొందరు వ్యవహరిస్తున్నారు. ముందుగా హెూల్ సేల్ మాత్రమే చేస్తామని మొబైల్ వ్యాపారం లోకి దిగిన మార్వాడీలు ఆ తర్వాత రిటైల్ రంగంలోకి వచ్చారు. ఇప్పుడు సర్వీసింగ్ కూడా మేమే చేస్తాం అంటూ స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తున్నారు. కావాలని రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తూ తాజాగా మరో నాలుగు కొత్త షాపులను ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు. వలస వచ్చిన వీరి వల్ల స్థానికంగా ఉన్న యువత ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లే పరిస్థితి తీసుకొస్తున్నారు. కావాలనే కమల నగర్ లో షాపుల యజమానులకు అత్యధిక అడ్వాన్సులు, రెట్టింపు అద్దెలు ఆశ చూపుతో స్థానికంగా ఉన్న వ్యాపారులకు గిట్టుబాటు కాకుండా చేస్తున్నారు. వీరి ఆకృత్యాల పట్ల విసిగిపోయిన స్థానిక మొబైల్ వ్యాపారులు గురువారం ఆందోళన సైతం చేశారు. స్థానిక పెన్నార్ భవన్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీగా వెళ్లి, కలెక్టరేట్ ఎదుట ఫాదర్ ఫెర్రర్ విగ్రహం వద్ద నిర్వహించిన ధర్నాలో స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో లిఖితపూర్వకంగా 40 షాపులకు మాత్రమే పరిమితమైన మార్వాడిలు తాజాగా మరో నాలుగు షాపులను ఓపెన్ చేస్తున్నారు. సర్వీసింగ్ రంగంలోకి కూడా దిగడంతో స్థానిక వ్యాపారులు సర్వీసింగ్ సెంటర్ నిర్వాహకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**మార్వాడిలు ఓవైపు వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటూ పోతూనే.. మరోవైపు కమల నగర్ ను తమ కబంధహస్తాల్లోకి తీసుకుంటున్నారు. మొబైల్ వ్యాపారంలో చాలా వాటికి జీఎస్టీ బిల్లులు ఇవ్వకుండా వ్యవహరిస్తున్నారు. అలాగే స్మగుల్ గూడ్స్ విక్రయిస్తున్నారన్న ఆరోపణలు వారిపై తీవ్రంగా ఉన్నాయి. దీనిపై ఆధారాలతో "నేటి దినపత్రిక సూర్య"లో మరో కథనంలో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.**

# వైసీపీ జిల్లా అధ్యక్షుడిని కలిసిన పార్టీ ఉపాధ్యక్షుడు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన అనంత వెంకట్రాంరెడ్డి నీ హీరేహాళ్ వైసీపీ నేత పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గొలసలపల్లి రాళ్ల తిమ్మారెడ్డి శనివారం అనంతపురం జిల్లా అధ్యక్షుడు స్వగ్రామంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాళ్ల తిమ్మారెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు తమ వంతు సహకారం అందించాల్సిందిగా పార్టీ ప్రతిష్టతను పెంచే దిశగా కార్యకర్తలు, నాయకులతో సమన్వయం చేసుకొని ముందుకెళ్లాలని జిల్లా అధ్యక్షులు సూచించారని రాళ్ల తిమ్మారెడ్డి తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డిని శాలువాతో పూలమాలతో సత్కరించారు. పార్టీకి, కార్యకర్తలకు అనుగుణంగా నడుచుకుంటానని మీకు ఏ సమస్య వచ్చినా తమరు దృష్టికి తీసుకురావాలని అనంత వెంకట్రాం రెడ్డి చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ పాత్రికేయుడు మర్రి స్వామి పాల్గొన్నారు.

## వ్యక్తిపై దాడి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని రామ్ నగర్ లో శ్రీహరి అనే వ్యక్తి పై అతని బావమరిది ఆదినారాయణ శనివారం ఉదయం దాడి చేసి గాయపరిచిన సంఘటన చోటుచేసుకుంది. శ్రీహరి తన భార్యతో ఘర్షణ పడుతుండగా ఒక్కసారిగా అతని బావమరిది దాడి చేసి గాయపరిచినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తాడు. తీవ్ర గాయాల పాలైన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలలో రాణించిన కేజీబీవీ విద్యార్థులు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని సోమలాపురం ఉన్నత పాఠశాలలో శనివారం నాడు ప్రారంభించిన మండల స్థాయి ఎస్ జి ఎఫ్ మండల స్థాయి పోటీలలో కేజీబీవీ విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటారు. మొత్తం కేజీబీ విద్యార్థులు పదిమంది పలు విభాగాలలో సత్తా చాటారు. వారి వివరాలు ఇలా ప్రతిభ పొందిన క్రీడాకారుల వివరాలు ఇలా మండల స్థాయిలో శ్రీలత (హై జంప్) టీ.మానస( షార్ట్ పుట్ )పల్లవి,(600 మీటర్స్ ), దీక్షిత(100)మీటర్ రన్నింగ్లలో, దివ్య, (600), అన్విత, పవిత్రగంగా,మేఘన, మానస, తదితరులు క్రీడాకారులు కేజీబీవీ విద్యాలయం నుంచి మండల స్థాయి మీట్కు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా పి ఈ టి కేశమ్మ ను, క్రీడాకారులను ఎస్ ఓ శిల్ప అభినందించారు.

# అంబేద్కర్ నగర్‌లో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం

హిందూపురం మేజర్ న్యూస్: రాష్ట్రంలోఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి100 రోజులు పూర్తి అయిన సందర్భంగా మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ నగర్ లో(27 వార్డ్)ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సూచన మేరకు స్థానిక వార్డ్ టిడిపి ఇన్చార్జ్, మాజీ కౌన్సిలర్ శశికళ, జయసింహ ఆధ్వర్యంలో సచివాలయసిబ్బంది,టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు అందజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు మేరకు ఒక్కొక్కటే నెరవేరుస్తున్నారని భవిష్యత్తులో ప్రజా సంక్షేమంతో పాటు ప్రజాభివృద్ధికి అధిక ప్రాధాన్య త ఇవ్వడం జరుగుతుందని వార్డ్ టిడిపి ఇన్చార్జ్ శశికళ జయ సింహ తెలిపారు, ప్రభుత్వానికి సంబంధించిన సంక్షేమ పథకాల పట్ల ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరిస్తూ కరపత్రాలు ఇంటింటికి అందజేశారు,ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందిచంద్ర శేఖర్, మోహేష్ రాజ్,ప్రభాకర్,లక్ష్మి ,హరిత, టిడిపి నాయకులు నాగార్జున,రవి,పాండు,నరసింహ, శంకర్, కదిరప్ప, అశ్వత్తప్ప పాల్గొన్నారు .



# చంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేర్చిన దాఖలాలు లేవు

### – హామీలు నెరవేర్చితే అప్పుడు మంచి ప్రభుత్వం అవుతుంది .– నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** చంద్రబాబు గారు అధికారంలోకి రావడం కోసం ఎన్నో హామీలు ఇచ్చారని వాటిని నెరవేర్చితేనే ప్రజలే మంచి ప్రభుత్వం అంటారని అనంతపురం మేయర్ మహమ్మద్ వసీం సలీం అన్నారు. శనివారం అనంతపురంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్నటువంటి నీరు ప్రగతి ఉద్యానవనంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానవనంలో మేయర్ వసీం తో పాటు వాసంతి సాహిత్య,కోగటం విజయభాస్కర్ రెడ్డితో కలిసి చీపుర్లు పట్టుకొని పార్కును శుభ్రం చేశారు. ఈ సందర్భంగా మేయర్ వసీం విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు ఏనాడు ఇచ్చిన హామీలను అమలు చేసిన దాఖలాలు లేవన్నారు.గత ఎన్నికల సమయంలో సూపర్ 6 హామీలు అంటూ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు 100 రోజుల పాలనలో ఏ ఒక్క హామీని అమలు చేయలేకపోయారన్నారు.నేడు 100 రోజుల పాలన అంటూ ప్రజల వద్దకు వస్తున్నారని సూపర్ 6 హామీలు ఏమైనాయో ముందు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చినటువంటి హామీల్లో ఇంటిలో ఎంతమంది ఉన్నా 15 వేలు తల్లికి వందనం ఇస్తామన్న హామీ ఏమైంది,నిరుద్యోగ భృతి ఏమైంది,20 లక్షల ఉద్యోగాలు ఏమైనాయి,ఉచిత బస్సు ప్రయాణం ఏమైంది,3 సిలిండర్లు ఏమైనాయి,రైతు భరోసా ఏమైందో టీడీపీ నేతలు ప్రజలకు చెప్పాలన్నారు.జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను తీసివేసి రూ.99 మద్యం ఇస్తున్నామని ఇంటింటికీ వెళ్లి చెపుతారా అని ఆయన ప్రశ్నించారు.100 రోజుల పాలనలో టీడీపీ నేతలు కక్షసాధింపు చర్యలు, ప్రాజెక్టుల పేర్లు మార్పు,సెబ్ రద్దు,సీబీఎస్సి సీట్లు రద్దు వంటివి తప్పా ఏమి లేవన్నారు.ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అంతర్జాతీయ ప్రమాణాలతో పులివెందులలో మెడికల్ కళాశాల నిర్మిస్తే అందులో మెడికల్ సీట్లు కూడా వద్దని కేంద్రానికి లేఖ రాయడం బాధాకరమన్నారు. గతంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశారని,చెప్పిన ప్రతి అభిరుద్దిని చేసి చూపించారన్నారు.టీడీపీ నేతలు ఎన్నికల హామీల నుండి ప్రజల దృష్టి మరల్చేందుకు రోజుకొక ఇస్యూ తీసుకువస్తూ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని ప్రజలంతా గమనిస్తున్నారన్నారు.అదే విధంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ 100 రోజుల పాలనలో ఆయన ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కమల్ భూషణ్, కొండ్రెడ్డి ప్రకాశ్ రెడ్డి, కాకర్ల శీనా, పలువురు నేతలు పాల్గొన్నారు.

# దళిత విద్యార్థి సంఘాల ఆమరణ నిరాహార దీక్ష భగ్నం

### – అర్థరాత్రి నాయకులను అరెస్టు చేసిన పోలీసులు – డీసీవోను సస్పెండ్ చేసేంతకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరిక





**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :**అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో సీట్ల భర్తీలో అవకతవకాలకు పాల్పడిన డీసీవో ఏ.మురళీకృష్ణను సస్పెండ్ చేయాలని దళిత విద్యార్థి సంఘాల నాయకులు శుక్రవారం అనంతపురము కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ఆమరణ నిరహార దీక్షను పోలీసులు భగ్నం చేశారు. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తరువాత 1 గంటల ప్రాంతంలో దీక్ష శిబిరానికి వన్‌టౌన్ సీఐ రాజేంద్రనాథ్ ఆధ్వర్యంలో పోలీసులు చేరుకున్నారు. శిబిరంలో దీక్షలో పడుకున్న ఎస్సీ,ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు. మధు, డీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులుమారుతి, అప్ప కమిటీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు మద్దుల చెరువు వెంకీ,రాము, రామాంజి, వీసీకె నాయకులు మహాలింగ,మల్లప్ప.తదితర నేతలను పోలీసులు అరెస్టు చేసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా మధుప్రసాద్ మాట్లాడుతూ సీట్ల భర్తీలో జరిగిన అవతవకాలకు సంబంధించి ఆధారాలు అందచేసి నెలరోజులుకు పైగా గడుస్తున్నా విచారణ జరిపి డీసీవోపై చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. దళిత విద్యార్థులకు న్యాయం చేయాలని పోరాటం చేస్తున్నా తమను అర్ధరాత్రి పోలీసులు అరెస్టు చేసి ఉద్యమాలను అణిచివేయాలని చూడటం అన్యాయమన్నారు. దళిత విద్యార్థులకు కళ్లేదుట అన్యాయం జరుగుతున్నా డీసీవోపై చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు ఎందుకు ఉదాశీన వైఖరి అవలంభిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఆమరణ నిరహార దీక్షను భగ్నం చేసినంత మాత్రం పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదని, డీసీవోను సస్పెండ్ చేసేంత వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.

# కలెక్టర్ కార్యాలయంలో పరిశుభ్రత చర్యలు



**పుట్టపర్తి, మేజర్ న్యూస్:** స్వచ్ఛత హీ సేవ – 2024 కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరిశుభ్రత చర్యలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్వో కొండయ్య, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాదలతో కలిసి స్వచ్ఛత హి సేవ పై ప్రతిజ్ఞ చేశారు .అనంతరం మున్సిపాలిటీ సిబ్బంది కలెక్టర్ కార్యాలయం పరిసరాలను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ – 2024 కార్యక్రమాన్ని రాష్ట్రంలో ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండవ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో ప్రతిరోజు ఒక కార్యక్రమం అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు భాగస్వామ్యంతో నిర్వహించడం జరుగుతుందన్నారు. మన జిల్లా, పట్టణం, మండలం, గ్రామం, వీధి, మన ఇళ్లు, మన కార్యాలయం అన్ని కూడా స్వచ్ఛంగా ఉంచాలన్నారు. 2017వ సంవత్సరం నుంచి ఈ కార్యక్రమాలు నిర్వహిస్తుండగా, ఈ సంవత్సరం స్వచ్ఛత హి సేవ పేరుతో మొదలుపెట్టామన్నారు. స్వచ్ఛత పట్ల మన స్వభావం లోను, సంస్కారంలోనూ మార్పు రావాలన్నారు. స్వచ్ఛత హి సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వల్ల మానసికంగా ఆరోగ్యంగా ఉంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రతి గ్రామంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు అమలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుధ్య కార్మికులకు ప్రతి ఒక్కరికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. గ్రీన్ అంబాసిడర్లకు హెల్త్ చెకప్ లు కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.ప్రతి నెలలో ఒక రోజు కలెక్టర్ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిద్దామని అధికారులను సూచించారు.

### రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో

# నడిపిన ఘనత కూటమి ప్రభుత్వందే!!

**-రూ.1కోటి72లక్షలతో అభివృద్ధి పనులకు భూమి పూజచేసిన మంత్రి సవితమ్మ**





**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** వంద రోజుల కూటమి ప్రభుత్వం ఇటు రాష్ట్రాన్ని, పెనుకొండ నియోజకవర్గ అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత కూటమి ప్రభుత్వంకే దక్కుతుందని, మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. శనివారం మండలంలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా గుడిపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు నిర్మాణంకు భూమి పూజ చేశారు. అదేవిధంగా సోమందేపల్లి మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణంకు 32లక్షల నిధులతో భూమి పూజ గుడ్డం నాగేపల్లి నుండి సబ్ స్టేషన్ వరకు బీటీ రోడ్డు నిర్మాణంకై 1 కోటి 20 లక్షల రూపాయలతో భూమి పూజ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సవితమ్మ మాట్లాడుతూ 100 రోజుల్లో పెనుకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నామని ఎన్నికల్లో ఇచ్చిన హామీల భాగంగా అభివృద్ధి పనులకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఆర్థికంగా ఎన్నో సవాళ్లు, ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రజలందరికీ ప్రభుత్వ పథకాల లబ్దిని వేకూర్చడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని ప్రజలందరికీ న్యాయం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు వందరోజుల పండుగను ప్రజల మధ్య జరుపుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగానే మే నెలలో పెంచిన పెన్షన్ మొత్తాన్ని బకాయిలతో కలిపి మొదటి నెల ప్రతి ఇంటికి వెళ్లి 7వేల రూపాయల పెన్షన్ ను అందజేశామన్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. పేద ప్రజల కడుపు నింపడానికి అన్న క్యాంటీన్లను పునరుద్ధరించామన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు, సర్వే రాళ్లపై గత ప్రభుత్వ నాయకుల ఫోటోలను తొలగించి ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని మంత్రి సవితమ్మ వివరించారు.

**కమీషన్ల కోసమే వైసీపీ నేతలు లడ్డూ నాణ్యతలో రాజీపడ్డారు :** టీటీడీ లడ్డులో జంతువుల కొవ్వు ఉపయోగించి, భక్తుల మనోభావాలు దెబ్బతీశారని, పరమ పవిత్రమైన తిరుమలలో ఇంతటి ఘోర అపచారానికి పాల్పడిన నీచులపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజల మనోభావాలతో ఎవరూ చెలగాటం ఆడవద్దు, కూటమి ప్రభుత్వం వచ్చాక టీటీడీలో ప్రక్షాళన చేస్తున్నామని, ప్రజల మనోభావాలు గౌరవించకుండా ఆలయ పవిత్రత దెబ్బతీశారని మంత్రి సవితమ్మ తెలియచేశారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ నాయకులు డివి ఆంజనేయులు, నీరగంటి చంద్ర ,మాజీ జెడ్పిటిసి రమణ, మాగే చెరువు సర్పంచ్ నరసింహులు, చల్లపల్లి రామకృష్ణ ,చల్లపల్లి సంజీవరెడ్డి, చాలకూరు భాను కీర్తి, మాజీ ఎంపీపీ వెంకటేశులు, కన్వీనర్ సిద్ధలింగప్ప, పట్టణ కన్వీనర్ సూర్యనారాయణ, మాజీ ఎంపీటీసీ కిష్టప్ప, సూర్యనారాయణ, ఆకుల రమణ, డీలర్ రమేష్ యాదవ్, అమర్నాథ్ యాదవ్, మాజీ ఎంపిటిసి ప్రభాకర్ యాదవ్, సోమశేఖర్, హరికృష్ణ యాదవ్, శ్రీనివాసులు యాదవ్, మద్దిలేటి, లబ్లీ, నరసింహులు, ఆనంద్ తదితరులు, జనసేన పార్టీ నాయకులు నాగరాజు, శిరీష, గంగాధర్, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో అపార నమ్మకం కలిగింది

**-కరపత్రాల పంపిణీలో టిడిపి శ్రేణులు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై 100 రోజుల్లోనే ప్రజల్లో అపార నమ్మకం కలగడం ఆనందంగా ఉందని టిడిపి మండల ఉపాధ్యక్షులు రాఘవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చిగిజర్ల గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఎన్ డి ఏ కూటమి నాయకులు అటహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన శ్రేణులు, సచివాలయ సిబ్బం దిఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి స్టిక్కర్లను అతికించారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల్లో బాగంగా పింఛన్లపెంపు, అన్నాక్యాంటీన్లు, మెగా డీఎస్సీ, గ్రామాలలో సీసీరోడ్లు వంటి ఎన్నో కార్యక్రమాలను అమలుచేయడం జరిగిందనిప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన పట్ల ప్రజలు ఎంతో సంతృప్తిగా ఉన్నారన్నారు. వచ్చే దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించడానికి ఎన్ డి ఏ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లోని మిగిలిన పథకాలు కూడా త్వరలోనే ప్రవేశపెట్టడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అశోక్, తదితరులు పేర్కొన్నారు.

## 'ఇది మంచి ప్రభుత్వం' కరపత్రాలు పంపిణీ



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని సచివాలయ-3 ఆల్విన్ కాలనీ నందు ఇది మన మంచి ప్రభుత్వం 100 రోజుల ఎన్డీఏ కూటమి ప్రభుత్వము చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఇంటింటి కార్యక్రమంను మంత్రి యస్ సవితమ్మ ఆదేశాల మేరకు పెనుకొండ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు పర్యటించి ఎన్డీయే ప్రభుత్వం 100రోజుల పాలన గురించి వివరిస్తూ, కాలనీలలో సమస్యలను గుర్తించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ టిడిపి అధ్యక్షులు శ్రీరాములు, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, నాయకులు త్రివేంద్ర, కృష్ణ మూర్తి, ప్రసాద్, సుబ్రహ్మణ్యం, అరుణ, కురుబ రామాంజనేయులు, కురుబ నంజుండ, లక్ష్మి దేవమ్మ, చెంద్రాయుడు, సోము, జనసేన శ్రీదేవి, చంద్రకాంతమ్మ, నారాయణ నాయక్, మూర్తి, సూరి, బాబా ఫ్రక్రోద్దీన్, అంజి, బిజెపి హనుమంతు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఇది మన మంచి ప్రభుత్వం గురించి కాలనీ వాసులకు ఇంటింటా పంప్లెట్స్ పంపిణీ చేసి మరియు ప్రతి ఇంటింటా స్టికర్స్ అతికిస్తూ ప్రచారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పట్టణ టీ.డి.పి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు సచివాలయం సిబ్బంది, కాలనీ ప్రజలు పాల్గొనడం జరిగింది.

### నేడు రామగిరి మండలంలో

## పర్యటించనున్న ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ..

**-వంద రోజుల పాలనసందర్భంగా సిసి రోడ్లు శంకుస్థాపన..**
**-కన్వీనర్ సుధాకర్, మారుతి ప్రసాద్, శ్రీధర్ నాయుడు**





**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ రామగిరి మండలంలో శనివారం పర్యటించ నున్నట్లు మండల కన్వీనర్ సుధాకర్, టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు తెలిపారు. వారు మాట్లాడుతూ 100 రోజుల ఎన్డీఏ పాలన -100 అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా, మన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆధ్వర్యంలో రామగిరి మండలంలో శనివారం సిసి రోడ్లు శంకుస్థాపన చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కుంటిమద్ది గ్రామంలో సిసి రోడ్లు శంకుస్థాపన తర్వాత గంగంపల్లి గ్రామంలో , తరువాత మాదాపురం, కొత్త గాది కుంట , దుబ్బార్లపల్లి, తిమ్మాపురం, గరమేకలపల్లి, గ్రామాలకు విచ్చేయడం జరుగుతుంది. కనుక పంచాయతీలోని ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ,పరిటాల అభిమానులు యువత పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక లాభాలు

**- జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు**



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు పంటలను సాగు చేసే అధిక దిగుబడితో పాటు సంపూర్ణ ఆరోగ్యాన్ని కూడా ఇవ్వచ్చుని జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు పేర్కొన్నారు. బత్తలపల్లి లో ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలను సాగు చేస్తున్న నెట్టెం నాగేంద్రమ్మ పొలాన్ని వ్యవసాయ అధికారులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విషపూరిత మందులు లేకుండా కేవలం ప్రకృతి వ్యవసాయం ద్వారా విస్తీర్ణాన్ని పెంచుతూ వివిధ రకాల పంటలను సాగు చేయడం సమాజానికి మేలు చేసిన వారమవుతామన్నారు. మీకు అవసరమైతే ప్రకృతి వ్యవసాయం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అవార్డు గ్రహీత నెట్టెం నాగేంద్రమ్మ ద్వారా సూచనలు సలహాలు తీసుకోవాలనిపిలుపునిచ్చారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి తదితరులు ఉన్నారు.

### హిందీ భాషా సేవ

## పురస్కారం అందుకున్న నారాయణ రెడ్డి



**రొద్దం, మేజర్ న్యూస్ :** కోగిర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడు జాబిలి చాంద్ బాషా ఆధ్వర్యంలో హిందీ దివస్ ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా దాదాపుగా 20 సంవత్సరాలు హిందీ ఉపాధ్యాయుడి పనిచేస్తూ ప్రస్తుతం ప్రధానోపాధ్యాయుడిగా పాఠశాలలో పనిచేసిన ఎస్ నారాయణ రెడ్డిని హిందీ భాషా సేవా పురస్కారం ప్రధానం చేశారు. పెనుకొండలో జరిగిన జిల్లా స్థాయి హందీదివాస్‌లో "హిందీ ప్రతిభా పురస్కారాలు"పొందిన కోగిర ఉన్నత పాఠశాలకు చెందిన పదవతరగతి కి చెందిన విధ్యార్థులు త్రిష, అలేఖ్య, అనూషా, దివ్య మరియు 9వ తరగతికి చెందిన హేమలతలను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించింది. వెంకటేశులు, పోతులయ్య, హసీన, రమేష్, రామంజి నేయులు, ఆదినారాయణ మాట్లాడుతూ విద్యార్థులు హిందీ బాష పట్ల మరింత మక్కువను పెంపొందింపజేసేందుకు హిందీ దివస్ వంటి కార్యక్రమాలెన్నో నిర్వహిస్తున్నారన్నారు.

## వైయస్సార్‌సీపీ నాయకులకు పరామర్శ



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగలూరు, అడగాకులపల్లి పర్యటనలలో భాగంగా ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం వారి స్వగృహంకు చేరుకుని విశ్రాంతి తీసుకుంటున్న మం డల కన్వీనర్ నాగలూరు బాబురెడ్డిని, అడదాకులపల్లి సర్పంచ్ అలివేలమ్మ వెంకటరామిరెడ్డి ని, పట్టణంలోని మాజీ ఎంపీటీసీ మరళిని, పట్టణ మహిళా నాయకురాలు సుశీలమ్మని స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు పెనుకొండ నియోజకవర్గం ఇన్ చార్జ్ కేవి ఉషాశ్రీచరణ్ పరామర్శించి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్ రాష్ట్ర వాల్మీకి సంఘం అధ్యక్షులు పొగాకు రామచంద్ర, పట్టణ కన్వీనర్ బోయ నరసింహలు, కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ శ్రీకాంతరెడ్డి, వైశలి జయరెడ్డి, కొండపల్లి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం

## – పాల్గొన్న తెదేపా సీనియర్ నాయకుడు కళ్యం తిప్పే స్వామి



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని హులికల్లు పంచాయతీలోని శనివారం ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సోమనాథ్ అధ్యక్షతన తెదేపా సీనియర్ నాయకుడు , కళ్యం తిప్పేస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామంలోనే అధికారులతో కలిసి ఆయన ఇంటింటికి తిరిగి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లు ఇంటికి అతికించారు. ఈ సందర్భంగా కళ్యం తిప్పేస్వామి మాట్లాడుతూ ఇది పేదల ప్రభుత్వమని, ప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు ఒడిదడికలు ఉన్నప్పటికీ గత ప్రభుత్వం కంటే మెరుపుగా చురుకుగా ప్రజలకు పెను భారం లేకుండా చూస్తున్న ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమని ఆయన తిప్పేస్వామి వ్యాఖ్యానించారు. ప్రజల పక్షాన ప్రజలు ఆశీర్వదించిన కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని తిప్పేస్వామి అన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది నాగరాజు, మాంతేష్ నాయక్, నాయకులు పంచర్ గంగన్న, పరమేశ్వరప్ప, బంకు పరమేశ్వర, జయరాం, మంజు, పాల్గొన్నారు.

# 'ఇది మంచి ప్రభుత్వం'



నంబులపూలకుంట, మేజర్ న్యూస్: మండల పరిధిలోని వంకమద్ది గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని టిడిపి నాయకులు నరసింహులు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి స్టిక్కర్లు అతికించారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని తెలిపారు. వందరోజుల టిడిపి పాలనలో నియోజకవర్గంలో పాటు రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధిని గ్రామ ప్రజలకు ఆయన వివరించారు. ఆయనతోపాటు పలువురు టిడిపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైసీపీ మద్దతుదారు సర్పంచ్ టీడీపీలో చేరిక



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు డి. హీరేహాళ్ తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ హనుమంత రెడ్డి , చర్లపల్లి ఎంపీటీసీ మొండి మల్లికార్జున ఆధ్వర్యంలో శనివారం మలపనగుడి పంచాయతీ సర్పంచ్ బోయ రుద్రేష్ వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీ చేరడం జరిగింది. బోయ రుద్రేష్ మాట్లాడుతూ మలపనగుడి పంచాయతీ అభివృద్ధి కోసం కాలవ శ్రీనివాసులు సహాయ సహకారాలతో మలపనగుడి పంచాయతీ ప్రజల సహకారంతో పంచాయతీని అభివృద్ధి చేస్తాను అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మలపనగుడి తెలుగుదేశం పార్టీ నాయకులు దుర్గప్ప, ఉమేష్, తిమ్మప్ప, పాల్గొన్నారు.

# 'ఇది మంచి ప్రభుత్వం'

## – ఇంటింటికి కరపత్రాలను అందచేసిన టీడీపీ నాయకులు

**మడకశిర, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఆధ్వర్యంలో పట్టణంలో చాకలి కుంట, ఇందిరమ్మ కాలనీ లో స్థానిక టీడీపీ నాయకులు శనివారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు.కుటమీ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా వంద రోజుల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజలకు ప్రభుత్వం 100 రోజుల్లో చేపట్టిన అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ,ఇంటింటికి కరపత్రాలు అందించి, స్టిక్కర్లను అంటించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ బాబు, వై బి, నాగరాజు శంకర్, తో పాటు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యతోనే సమాజంలో గుర్తింపు

## – పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి – ఎంపీ పార్థసారథి

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** విద్యతోనే సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మె ల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో శనివారం రూ.కోటి 14 లక్షల 50 వేల తో నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనాన్ని పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి పాటు హిందూపురం ఎంపీ పార్థసారథి, మాజీ మంత్రి పల్లె రఘు నాథరెడ్డి లు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ చదువు తోనే ప్రతి ఒక్కరికి సమాజంలో గౌరవం లభిస్తుందని అన్నారు. పేద విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని పేర్కొ న్నారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. పేద విద్యార్థుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. మంచి క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకో వాలని ఎంపీ పార్థసారథి విద్యా ర్థులకు పిలుపు నిచ్చారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం నిధులకు వెనుకాడకుండా వారి అభ్యున్నతికి కృషి చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వంలో జగన్ నాడు-నేడు పథకం తీసుకొచ్చి రంగులు మార్పు తప్ప విద్యాభివృద్ధికి ఏ మాత్రం పాటు పడలే దని పేర్కొన్నారు. చదువు ఉంటేనే భవిష్యత్తులో ఎక్క డైనా రాణించవ చ్చునని మాజీ మంత్రి



డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. విద్యా అభివృద్ధికి టీడీపీ కూటమి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోం దని , ప్రతి విద్యార్థి బాగా చదువుకొని మంచి ఉద్యోగం పొందాలని నియోజ కవర్గ జన సేన ఇన్ ఛార్జ్ పత్తి చంద్రశేఖర్, లాయర్ రాజశేఖర్ , మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి, మండల కన్వీనర్ జయచంద్ర విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమం లో డిఇఓ మీనాక్షి, మండల ఎంపిపి పర్వీన్ భాను, ఎంఈఓ లు రమణ, సురేష్ బాబు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొ న్నారు. అనంతరం వరద బాదితుల సహా యార్థం విద్యార్థులతో పాటు పలువురు నాయకులు రూ .5లక్షల రూపాయలు నగదును ఎమ్మెల్యేకి అందజేశారు.

# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



తనకల్లు, మేజర్ న్యూస్ : మండలంలోని గేమే నాయక్ తాండ గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ మూడే కాంతమ్మ ఆధ్వర్యంలో శనివారం ఇది మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందిం చడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ వచ్చిన 100 రోజుల్లోనే మెగా డీఎస్సీ, పింఛన్లు 4000 వేలకు పెంచడం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం, ఉద్యోగస్తులకు ఒకటో తారీకు జీతాలు, పంపడం రద్దయిన అన్న క్యాంటీన్లు పునర్ ప్రారంభం, విజ యవాడ వరద బాధితులకు పది రోజుల్లోనే మన ముఖ్యమంత్రివర్యులు రాత్రింబవళ్లు కష్టపడి పరిస్థితులు చక్కదిం చడం జరిగిందన్నారు. ప్రభుత్వ పథకాల అమలు, వందరోజుల పాలన అంశాలపై ప్రజలకు తెలియజే యడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మూడేకాంతమ్మ భర్త ఉత్తన్ననాయక్, పంచాయతీ సెక్రెటరీ ఆంజనేయులు, వెల్ఫేర్ అసిస్టెంట్ హర్షవర్ధన్, సచివాలయ వివిధ శాఖల సిబ్బంది, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బి.శంకర్ నాయక్, గోపాల్ రెడ్డి, ఏం. భాస్కర్ నాయక్, బి. యుగంధర్ నాయక్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొ న్నారు.

# నేడు నల్లమాడ మండలంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పర్యటన

నల్లమాడ, మేజర్ న్యూస్ : టీడీపీ కూటమి ప్రభు త్వం వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి నియోజకవ ర్గంలోని నల్లమాడ మండలం నేడు వెళ్ళమద్ది పంచా యతీ లో ఆదివారం నిర్వహించే ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూ ర రెడ్డి హాజరుకాను న్నారు. ఈ కార్యక్ర మానికి ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,జన సేన ,బిజెపి నాయకులు హాజరు కానున్నారు. ఈ కార్యక్రమానికి మండ ల అధికారులు, ఉద్యోగులు స్థానిక ప్రజాప్రతినిధులు,టీడీపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు హాజరుకావాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా మండల కన్వీనర్ మైలేశంకర్ తదితరులు సమా వేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# తాగునీటి సమస్యను తీర్చిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు



మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని గౌడనహల్లి గ్రామంలో ఏర్పడిన తాగునీటి సమస్య పరిష్కారంగా గతంలో స్థానిక ఎమ్మెల్యే రాజు నూతన బోరును తాగునీటి సమస్యకై తవ్వించడం జరిగిందని , ఎమ్మెల్యే రాజు ఆదేశాల మేరకు అధికారులు శనివారం ఆ నూతన బోరుకు నూతన మోటార్ను, పైపులను బిగించి,వారు ప్రారంభించారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం చూపినందుకు ఎమ్మెల్యే రాజు స్థానిక గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వరద బాధితులకు ఆర్థిక చేయూత



అమడగూరు,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ ప్రగతి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ఎటువంటి విరాళాలు లేకుండా సొంతంగా రూ.7500 నగదును ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో శనివారం డిడి తీసి విజయవాడ వరద బాధితుల కోసం ముఖ్యమంత్రి సహా య నిధి(సీఎం రిలీఫ్ ఫండ్)కు నగదును పంపినట్లు కరస్పాం డెంట్ బి. విజయమ్మ , మంజునాథ తెలిపారు. వరద బాధితుల కోసం తమ వంతు సహకారం అందించిన విద్యార్థులు, తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయ బృందానికి పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు.

# పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్పి



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్‌ను కదిరి డి.ఎస్.పి శివ నారా యణ స్వామి శనివారం తనిఖీ చేశారు. డిఎస్పి రాక సందర్భంగా ఎస్సై శ్రీధర్, పోలీస్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం డిఎస్పి మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ తీసుకుం టున్న చర్యలు, పెండింగ్ కేసుల వివరాలు డిఎస్పి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కదిరి రూరల్ సీఐ నాగేంద్ర, జమేదార్ ఓబులేసు, పోలీస్ సిబ్బంది అమల, ప్రభాకర్, హొంగార్డు రాజు ఉన్నారు.

## అనంతలో ఘరానా మోసం..

# డబ్బు ఇస్తానని సెల్ఫోన్ ఎత్తుకెళ్ళిన కేటుగాడు

- తాను డాక్టర్ అంటూ మోసం - ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఘటన
- అతనికి అందించిన సెక్యూరిటీ సిబ్బంది - అంశంలో అన్నీ అనుమానాలు





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని నటి నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఘరానా మోసం చోటుచేసుకుంది. దొంగతనాలకు ఘరానా మోసాలకు కేంద్రబిందువుగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మారిందంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో ఇక్కడ విధులు నిర్వహిస్తున్నానంటూ ఓ వ్యక్తి మహిళ దగ్గర నుంచి డబ్బులు కాజేసిన సంఘటన మరువకముందే మరో సంఘటన తీవ్ర కలకలం రేపింది. ఇప్పుడు ప్రధానంగా అక్కడ పనిచేసే సెక్యూరిటీ సిబ్బంది తన స్వహస్తాలతో నకిలీ డాక్టర్ కు సెల్ ఫోన్ అందించిన ఘటన తీవ్రదుమారం రేపింది.

నగరంలోని కమలానగర్ లో ఉన్న సదా మొబైల్స్ యజమాని అయిన సదానంద గుప్తకు శనివారం మధ్యాహ్నం 97043 09061 నంబరు నుంచి ఫోన్ చేసి తాను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్యుడిని, అని, తాను ఆర్థోవిభాగంలో ప్రత్యేక చికిత్సను అందిస్తాను అని తెలిపాడు. తనకు వివో వీ 24 అనే సెల్ ఫోన్ సుమారు 40000 రూపాయల విలువగల మొబైల్ కావాలని తెలిపాడు. దీంతో తాను ఆ మొబైల్ ను తీసుకొని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వెళ్లానని తెలిపాడు. ఆసుపత్రి పైన నేను ప్రత్యేక విభాగం లో ఉన్నానని మీకు అనుమతి లేదంటూ తెలిపి కింద ఉన్న సెక్యూరిటీ సిబ్బందితో పంపాలని తెలిపారు అన్నారు. దీంతో అక్కడి నుంచే తన సెల్ ఫోన్ ద్వారా డాక్టర్ తో అక్కడ విధులు నిర్వహిస్తున్న సుకన్య అనే సెక్యూరిటీ సిబ్బందితో మాట్లాడించారు. ఆమె పూర్తి స్థాయిలో సమ్మతించిన తర్వాత మొబైల్ ను అతను ఆమెకు అందించి వైద్యుడికి అందించాలని తెలిపాడు. దీంతో ఆ సెక్యూరిటీ సిబ్బంది మొబైల్ తీసుకుని సర్జికల్ విభాగంలో ఉన్న నకిలీ వైద్యుడికి మొబైల్ ను అందించింది. తరువాత అతను డబ్బులు తీసుకుని వస్తాను అని చెప్పి అక్కడి నుంచి కూడా ఇచ్చాడు. దీంతో ఆమె పది నిమిషాలు అక్కడే ఉండి అనంతరం మొబైల్ అందించిన సదానంద గుప్తకు విషయాన్ని తెలియజేసింది. వైద్యుడు అని నిర్ధారించకుండా కనీసం అతనిని గుర్తుపట్టకుండా మొబైల్ ఎలా అందించారంటూ ప్రశ్నించడంతో అసలు విషయం బయటకు వచ్చింది. సెక్యూరిటీ సిబ్బంది కనీసం తమ ఉన్నత స్థాయి సూపర్వైజర్లకు సమాచారం అందించకుండా మొబైల్ ను ఎలా అందించారంటూ ప్రశ్నించారు. ఈ వ్యవహారం అంతా కుట్రపూరితంగా సాగిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం నగరంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వైద్యుడిని గుర్తుపట్టకుండా ఎలా వ్యవహరించారంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు, వైద్యుడు అని నిర్ధారించకుండా కేవలం చెప్పిన మాటలు విని తీసుకుంటారా అంటూ ప్రశ్నించడంతో తనకు తెలియదంటూ సమాధానం చెప్పింది.

## జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

కొత్తచెరువు, కళ్యాణదుర్గం, కుందుర్పి
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, రొళ్ల, గుడిబండ, అగళి,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల

# 20 ఏళ్లుగా నీతి, నిజాయతీగా నిలబడిన నాయకుడిని నేనే..

- క్రిస్టియన్ ఆస్తులు కొల్లగొట్టి కాజేసి పరారీలో ఉన్న నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలి
- ప్రభుత్వ ఆస్తులను కబ్జా చేస్తే.. కబ్జాలను కూలగొట్టి ప్రభుత్వానికి అప్పగిస్తాం
- వంద రోజులలో అద్భుతమైన పాలన కొనసాగించాం - చాయ్ పే చర్చా కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**కదిరి, మేజర్న్యూస్ :** గత 20 సంవత్సరాలుగా కదిరి నియోజకవర్గంలో నీతి, నిజాయితీగా నిలబడిన నాయకుడు నేను తప్పాఎవరూ లేరని, ఈ 20 ఏళ్లలో నటించిన వారు, ఎన్నికల సమయంలో నటించిన వారు నేడు కనుమరుగయ్యారని అని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. శనివారం పట్టణంలోని వలిసాబ్ రోడ్డులో ఉన్న తజ్ముల్ టి. స్టాల్ నందు చాయ్ పే చర్చా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కందికుంట నిర్వహించారు. దాదాపు ఇరువై సంవత్స రాలుగా ఈ నియోజకవర్గంలో ముసుగేసుకొన్న ముసుగువీరులు మేము చాలా మంచి వాళ్లం.. కందికుంట వెంకటప్రసాద్ ప్రజలకు ఎనిమి అని నమ్మిస్తూ ఆయన మనం జాగ్రత్తగా ఉండాలని పబ్బం గడుపుకొంటూ వచ్చారని, ఎన్నికల సమయంలో కందికుంటను అడ్డుకోవాలని ముసుగువీరులు ప్రయత్నించారని, కానీ ప్రజలు ఇచ్చిన చారిత్రాత్మకమైన తీర్పుతో ముసుగువీరులు ప్యాకప్ అయ్యారన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు అన్నీ గమనిస్తారని, చీటింగ్ కేసులు, భూ కబ్జాలు, ఫోర్జరీలు, క్రిస్టియన్ ఆస్తులు గురించి గమనిస్తారన్నారు. క్రిస్టియన్ ఆస్తులు కాజేసి కర్నాటకలో క్రిమినల్ కేసులు పెట్టించుకొన్న పరారీలో ఉన్నారని, ఈ పరారీలో అయిన వారు ప్రజలకు సమాధానం చెప్పలేక పోయారన్నారు. పట్టణ నడిబొడ్డున ప్రశ్నిస్తున్నామని మీరు నిర్దోషులు అని తెలియజేసుకొనే ప్రయత్నం చేయాలని సూచించారు. కచ్చితమైన డాక్యుమెంట్లతో మిమ్మల్ని ప్రశ్నిస్తు న్నామని, క్రిస్టియన్ఆస్తుల కొల్లగొట్టే సమయంలో మీరు వేసిన చేసిన,అడుగులేంటి ప్రజలకు సమా ధానం చెప్పాలన్నారు. ప్రజలందరికి విజ్ఞప్తి చేస్తున్నా నని, 20 సంవత్సరాలుగా ఏ నాయకుడు నటించ లేదని, మీ అందరి ముందు నడుస్తూనే వస్తూనే ఉన్నానని, మీ ముందు నిజాయితీగా నిలబడిన నాయకుడు నేను తప్పా ఏ పార్టీలో లేరన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల పాలనలో అద్భుత పరిపాలన అందించామని ఎమ్మెల్యే తెలిపారు. కదిరి-ఎన్పీకుంట రోడ్డు మూడు నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చామని,ఇచ్చిన గడువులోగానే పనులు పూర్తి చేస్తామని తెలిపారు. అలాగే హంద్రీనీవా మెయిన్ బ్రాంచ్ ద్వారా మూడు మండలాలకు సాగునీరు అందిస్తామని, చెర్లోపల్లి ప్రాజెక్టుకు కేటాయించి పూర్తి స్థాయి నీటి మట్టం నింపుతామన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దృష్టికి తీసుకెళ్లామన్నారు. గత తమ ప్రభుత్వ హయాంలో రూ. 18కోట్లతో మైనార్టీ రెసిడెన్సియల్ స్కూల్ ఏర్పాటుకు చేశామని, ఇంకా మిగిలిన పనుల కోసం రూ. 2కోట్లు నిధులు మంజూరు చేయాలని మంత్రి నారాలోకేష్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. తమకు ముస్లిం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధిపై చిత్తశుద్ధ ఉందన్నారు. కదిరి మున్సిపాల్టీలో అక్రమంగా వేసిన లేఓట్లను కూలగొడతామని, అలాగే ప్రభుత్వ భూములన కబ్జాలు, ఆక్రమణలు చేసిన వాటిని కూలగొట్టి ప్రభుత్వానికి అప్పగిస్తామన్నారు. కబ్జాలు, ఆక్రమణలపై ముసుగువీరులు మతాన్ని, కులాన్ని ప్రేరేపిస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రానున్న నాలుగున్నర సంవత్సరాల కాలంలో కదిరి నియోజకవర్గంలో పరిపాలన అంటే ఏమిటి, అభివృద్ధి అంటే ఏమిటో ప్రజలకు చేసి చూపెడుతామని వివరించారు. కదిరి పట్టణానికి బైపాస్ రోడ్డు రావడం వల్ల పట్టణం ఇంకా విస్తీర్ణం కావాలి, ప్రజలకు అభివృద్ధి చెందాలన్నది ఆశయమని తెలిపారు. సమావేశంలో తెదేపా నాయకులు పవన్కుమార్రెడ్డి, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, కె.ఎస్. బహావుద్దీన్, కౌన్సిలర్ అల్ఫా ముస్తఫా, కటిక ఖాదర్బాషా, ఇతర నాయకులు పాల్గొన్నారు.



## విజయవాడ వరద బాధితుల కోసం విరాళాలు అందించడం అభినందనీయం

### - జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి

**అనంతపురం మేజర్ న్యూస్:** విజయవాడ వరద బాధితుల కోసం విరాళాలు అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. శనివారం అనంతపురం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో నగరంలోని టివి టవర్ ఎదురుగా ఉన్న గ్లోబల్ విద్యాసంస్థలకు చెందిన అధ్యాపక, అధ్యాపకేతర మరియు మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో విజయవాడ వరద భాదితులకు సహాయార్థంగా 2,00,116 రూపాయల చెక్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ కు గ్లోబల్ యాజమాన్యం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరద బాధితుల కోసం విరాళాలు అందించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ యాజమాన్యంతో పాటు అకడమిక్ డీన్ ఆంజనేయులు, కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల, స్కూల్ ప్రిన్సిపాల్ ఆదిలక్ష్మి మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# సంక్షోభంలోను సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం





**గోరంట్ల, మేజర్ న్యూస్ :** సంక్షోభంలోనూ సంక్షేమం అందించడం అది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే సాధ్యమని తెలుగుదేశం నాయకులు అన్నారు. గోరంట్ల మండలం పాలసముద్రం పంచాయతీలోని గ్రామాలలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వంద రోజుల్లో ఎన్డీఏ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడం జరిగింది. నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చంద్రన్న, 16, 437ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ విడుదల, అవ్వాతాతలకు పింఛన్ రూ.4000, దివ్యాంగులకు రూ.6000 ఇస్తున్నారు. లక్షల మందికి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్. నిరుద్యోగ యువత భవిష్యత్తుపై వెలుగు సంతకం మెగా డీఎస్సీ. ఉచిత ఇసుక విధానం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా కల్పించారని తెలియజేశారు. మూడు నెలలోనే పోలవరం, అమరావతి రాజధాని పనులతో పాటు గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి సీఎం చంద్రబాబునాయుడు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని, 3 నెలల్లోనే రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరి నాగరాజు, ప్రభుత్వ ఇన్చార్జి ఎంఇఓ గోపాల్, పంచాయితీ రాష్ట్ర వాల్మీకి సాధికార కార్యదర్శి బేళ్ళలచెరువు చంద్ర, క్లస్టర్ ఇంచార్జి మనోహర్ మండల ఉపాధ్యక్షుడు మూర్తి, ఇర్షాద్, గంగాధర్, అంజినప్ప, ఉదయ్, మల్లికార్జున, శంకర, సీన, అంజి, అక్ల నాయిక్, తిప్పన్న, గంగరాజు, సచివాలయ సిబ్బంది రాజశేఖర్, రామ్ నాయిక్, మధుర, సల్మా మరియు పాలసముద్రం పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్వారీని వెంటనే ఆపాలి

**-మంత్రి సవితమ్మ వద్ద మొరపెట్టుకున్న కేజీబీవీ పాఠశాల విద్యార్థులు**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** క్వారీ పేలుల వల్ల శబ్దాలవల్ల పాఠశాల భవనాలు బీటలు బారుతున్నాయని మండలంలోని పాపిరెడ్డిపల్లి వద్ద ఉన్న క్వారిని వెంటనే మూసివే యాలని గుడిపల్లి పర్యటనకు వెళ్తున్న మంత్రి సవితమ్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మంత్రి సవితమ్మ తో మాట్లాడుతూ క్వారీ పేలుళ్ల వల్ల పాఠశాల భవనాలు బీటలు బారడంతో భయభ్రాంతులకు గురి అవుతున్నామని కావున వెంటనే క్వారీని మూసివేయాలని కేజీవీపీ పాఠశాల విద్యార్థులు బోధనా సిబ్బంది తెలియజేశారు. ఈ సందర్భంగా వారి సమస్యలను క్షుణ్ణంగా విని త్వరలో పరిశీలించి వారిపైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు సవితమ్మ వారికి హామీ ఇచ్చారు.

# మంత్రి సవితమ్మకు స్వాగతం



**-తొగట వీర క్షత్రియ సంఘం నాయకులు**

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ కు మండల తోట వీర క్షత్రియ సంఘం అధ్యక్షులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తొగట వీర క్షత్రియ సంఘం అధ్యక్షుడు సిసిహరి రంగన గోపాల్ మహేంద్ర మంత్రి సవితమ్మకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు రేడియం స్టిక్కర్లు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని వెలగ మేకలపల్లి వై జంక్షన్ వద్ద ప్రమాదాల నివారణకు రోడ్డు ఇరువైపులా ఉన్న కంపలను తొలగించి విద్యుత్ స్తంభాలకు రేడియం స్టిక్కర్లను ఎస్సై రమేష్ బాబు సిబ్బందితో ఏర్పాటు చేయడం జరిగింది. ఎక్కువగా ఆ ప్రాంతంలో ప్రమాదాలు జరుగుతున్నాయని అందుకోసమే రాత్రి వేళలో వాహనాల రాకపోకుల డ్రైవర్లకు సూచనలుగా రేడియం స్టిక్కర్లు ఉపయోగపడతాయని ఏర్పాటు చేసినట్లు ఎస్సై రమేష్ బాబు మేజర్ న్యూస్ తో తెలియజేశారు.

# రిజర్వాయర్‌లో పడి వ్యక్తి ఆత్మహత్య



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గొల్లపల్లి రిజర్వాయర్లో ఓ వ్యక్తి అనారోగ్యంతో రిజర్వాయర్లో పడి మృతి చెందాడు. కియా ఇండస్ట్రీస్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రం పావగడ వినాయక్ నగర్ లో నివసిస్తున్న కే.జే సంతోష్( 58) సంవత్సరాలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండేవాడని దీంతో గొల్లపల్లి రిజర్వాయర్కు స్విఫ్ట్ కారులో వచ్చి రిజర్వాయర్ లో పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సంతోష్ కు భార్య భాగ్యలక్ష్మి, కుమారుడు జయంతు ఉన్నారు. విషయం తెలుసుకున్న కియా ఇండస్ట్రీస్ పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతుడు జేబులో ఉన్న కార్డు ద్వారా కనుక్కొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీస్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామన్నారు.

# తల్లీ బిడ్డల సంరక్షణ చేపట్టడం ప్రజల అదృష్టం



స్టాల్స్ ను పరిశీలిస్తున్న మంత్రి



మంత్రిని సన్మానిస్తున్న సిబ్బంది

**-ఐసిడిఎస్ సేవలు మరువలేనివి**
**-బీసి సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ**

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** గ్రామాలలో తల్లి, బిడ్డల సంరక్షణ ఐసీడీఎస్ శాఖ మహిళలు చేపట్టడం అదృష్టమని, వారికి ప్రభుత్వం అన్నివిధాల అండ దండ గా ఉంటుందని బీసి సంక్షేమ, చేనేత జవులి శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని షిర్డీ సాయి బాబా దేవాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టిక వారోత్సవాలు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ముందుగా షిర్డీ సాయిబాబాను దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి గోపాల్ రావు మంత్రికి ఆశీస్సులు అందించి, షిర్డీ సాయి నాథుని చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం ఐసీడిఎస్ శాఖలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్ ను పరిశీలించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అంగనవాడి సిబ్బంది చాలా ఇబ్బందులు, సమస్యలు ఎదుర్కొన్నారన్నారు. చాలీ, చాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్నా గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. 48 రోజులు దీక్షలు, ధర్నాలు చేసిన ఎటువంటి హామీలు ఇవ్వని చేతకాని ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అన్నారు. గతంలో అంగనవాడి సిబ్బంది చాలీ చాలని జీతాలు, వారు పడుతున్న అవస్థలు చూసి చంద్రబాబు వారికి అండగా నిలిచారన్నారు. తల్లి బిడ్డల సంక్షేమం కోసం మీరు చేస్తున్న కృషి అమోఘమన్నారు. భవిష్యత్తులో చంద్రబాబు ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని తెలిపారు. వారు అక్కడ ఏర్పాటు చేసిన పౌష్టికాహార తిన బండారాల స్ట్రాల్స్‌ను పరిశీలించారు. అనంతరం పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రిని అంగన్వాడీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీడి నాగమల్లీశ్వరి, సీడిపిఓ అనురాధ, ఏసిడిపిఓ గీతా బాయ్, సూపర్ వైజర్ లు శుభారాణి, నాగరాణి, రంజిత, యూనియన్ లీడర్ శ్రీదేవి, సిబ్బంది, తదితరులతో పాటు నాయకులు చంద్ర, సిద్ధ లింగప్ప, రామకృష్ణ, సంజీవరెడ్డి, భాను కీర్తి, ఆకుల రమణ, అమర్నాథ్ యాదవ్, మద్దిలేటి, లల్లీ, రమేష్ యాదవ్, ప్రభాకర్ యాదవ్, సోమశేఖర్, మురళి, నరసింహులు, రమణ, శ్రీధర్, రంగ, వెంకటేశులు, శివప్ప, రామాంజనేయులు, శివశంకర్ తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## పెనుకొండ పట్టణ, గ్రామీణ

# మహిళలకు శుభవార్త

**-బ్యూటిషన్ మరియు పార్లల్ మేనేజ్మెంట్ ఉచిత శిక్షణ**

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** కే గోపీనాథ్ పెనుగొండ బిజెపి సభ్యత్వం ఇంచార్జ్ వారి ఆధ్వర్యంలో పది రోజుల ఉచిత బ్యూటిషన్ మరియు పార్లర్ మేనేజ్మెంట్ శిక్షణ విద్యా అర్హత ఉన్న లేకపోయినా నెలకు రూ.15000ల నుంచి రూ.30000లు వరకు సంపాదించుకోవచ్చు. ఈ శిక్షణలో బ్యూటీ పార్లర్ ని ఎలా ప్రారంభించాలో కూడా నేర్పించబడును. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ కూడా ఇవ్వబడును. చెన్నైలో మేకప్ ఆర్టిస్ట్ గా పది సంవత్సరాలు అనుభవం ఉన్న శిక్షకురాలు కరుణచే మీకు శిక్షణ ఇవ్వబడును సెప్టెంబర్ 23 సోమవారం నుండి అక్టోబర్ 3 వరకు శిక్షణ తరగతులు నిర్వహించబడును. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించబడునని, ఆసక్తి ఉన్నవారు మీ పేరును నమోదు చేసుకోవాలంటే మా ఫోన్ నంబర్స్ 6304459524, 8790791969 సంప్రదించాలన్నారు.



# బోధనేతర పనులతో బోధనకు దూరం చేయవద్దు : ఎస్టియు



**కదిరి, మేజర్ న్యూస్:** పాఠశాల స్థాయిలో వివిధ రకాల యాప్ లను రద్దుచేసి ఉపా ధ్యాయులను బోధ నకు పరిమితం చేయా లని ఎస్టియు జిల్లా అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మొటుకపల్లి, కౌలేపల్లి, కుమ్మరవాండ్లపల్లి, సున్నపు కుంట తండా, బాలికోన్నత పాఠశాలలు, మున్సిపల్ పాఠశాలల లో ఎస్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరి గింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులను ఎన్నికల విధులు జనగణన తప్ప మిగతా ఏ విధమైన బోధనలు చేయించ కుండా నిబంధనలు చెబుతున్నా పెడచె విన పెడుతూ రకరకాల బోధ నేతల పనులు ఉపాధ్యాయు లకు అప్పచెప్పడం ఏమిటని ప్రశ్నించారు. మధ్యాహ్నం భోజనం ఫొటోలు అప్లోడ్, విద్యా కానుక, షూ కొలతలు అప్లోడ్, నాడు నేడు పనులు, అమ్మ వందనం, కోడిగుడ్లు, చిక్కీలు, బియ్యం లెక్కలు, మా ర్కులు అప్లోడ్ చేయడం, కాన్సిస్టెన్సీ రిదం యాప్, దీక్ష యాప్, ఫిర్కీ యాప్ వంటి నాన్ టీచింగ్ పనులన్నింటినీ ఉపాధ్యాయులకు చేయించడం బోధనకు దూరం చేయడం మంచిది కాదని తెలిపారు. అనుని త్యం పాఠశాలల్లో వృత్తి నిర్వాహణతో సంబంధంలేని బోధనేతర పనులతో ఉపాధ్యాయులు సతమతమ వుతున్నారని, డిజిటల్ అసిస్టెంట్ చేయాల్సిన పనులన్నీ తాను చేస్తూ తీవ్ర మానసిక క్షోభ అనుభవిస్తు న్నారన్నారు. పాఠశాలల్లో మరుగు దొడ్ల పర్యవే క్షణ బాధ్యతను ఉన్న తాధికారులు ఆయా పాఠశాలల హెచ్ ఎంలపై వేశారు. ఉపాధ్యాయులను రోజుకు నాలుగు సార్లు మరుగుదొడ్లను పరిశీలించి అందుకు సంబంధించిన పూర్తి వివరాలు రోజూ ఐఎంఎంఎస్ యాప్లో అప్లోడ్ చేయాల్సిన బాధ్యత అప్పజెప్ప డంతో ఇది ఉపాధ్యా యులకు తలకు మించిన భారంగా ఉందని తెలిపారు. బోధనకు ఆటంకం కలిగిస్తున్న యాఫ్ లను రద్దుచేసి, ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని తెలిపారు. బోధనేతర పనుల నిర్వహణకు ప్రతి పాఠశాలలో ఒక డిజిటల్ అసిస్టెంట్ ను నియమించాలని తెలిపారు. జిల్లా అసోసియేట్ అధ్య క్షులు జవహర్ మాట్లాడుతూ పని సర్దుబాటు ప్రక్రియలోని అసంబద్ధాలను తొలగించాలని, అవసరం ఉన్న ప్రాథమిక, ప్రాథమికోన్నత ,ఉన్నత పాఠశాలలలో అకడమిక్ ఇన్స్ట్రక్టర్ లను నియమించి బోధనకు ఆటంకం లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు నాయకులు సుధాకర్, వీర మహేశ్వర, ప్రధానోపాధ్యాయులు రాజగోపాల్ రెడ్డి, షంషీర్, కరుణాకర్ రెడ్డి, శివ శంకర్ రెడ్డి, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# సమ సమాజ దార్శనికుడు గురజాడ అప్పారావు

## – విశ్రాంత ఆచార్యులు రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి




**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్** :ఆధునిక సమసమాజ స్థాపనకు తన సాహిత్యంతో ప్రజా చైతన్యం నింపిన గొప్ప సంఘ సంస్కర్త రచయిత గురజాడ అప్పారావు నేటి సమాజం చదవాల్సిన అవసరం ఉందని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, విశ్రాంత ఆచార్యులు రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఎస్ఎస్బి ఎన్ తెలుగు శాఖ, మహిళ సాధికారత సంయుక్త ఆధ్వర్యంలో గురజాడ అప్పారావు 162 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్ ఎస్ బి ఎన్ సెమినార్ భవన్లో నిర్వహించిన కార్యక్రమానికి ఆచార్య రాజుపాలెం చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఎస్బిఎన్ కళాశాల కార్యదర్శి కే నిర్మలమ్మ, ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ అంకే శ్రీనివాసులు, ఎస్ఎస్బిఎన్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ దేవకి, ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి సావిత్రి, రచయిత షేక్ రియాజుద్దీన్, ఐద్వా జిల్లా కోశాధికారి చంద్రిక, ఉపాధ్యక్షురాలు రామాంజనమ్మ, మహిళా సాధికారత మాధవి తదితరులు హాజరై గురజాడ అప్పారావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ దేవకి అధ్యక్షతన విద్యార్థులతో నిర్వహించిన సెమినార్కు ముఖ్య అతిథి ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక తెలుగు సాహిత్య చరిత్రకు పునాది వేసిన గురజాడ అప్పారావు మానవాళి ఎదుర్కొంటున్న రుగ్మతలు అసమానతలు అప్పట్లోనే చాటి చెప్పిన గొప్ప దాశనికుడని కొనియాడారు. ఆయన 162 సంవత్సరాల క్రితం పుట్టినప్పటికీ గురజాడ సాహిత్యం నేటి సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. సమాజంలో స్త్రీపురుష సమానత్వాన్ని ఆయన కోరుకున్నాడని, అంటరానితనం లేని వ్యవస్థను నిర్మించుకోవాలని హిందూ ముస్లిం సామరస్యాన్ని కోరుకున్నారని, అవకాశవాదులను తగ్గించారని, ప్రకృతి పరిణామాల పట్ల విజ్ఞానవంతమైన ఆలోచనలను గురజాడ రేకెత్తించారని కొనియాడారు.గురజాడ సాహిత్యాలను మనమందరం అధ్యయనం చేయాలని,ఆచరించాలని పిలుపునిచ్చారు.

# అభివృద్ధి గురించి ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలి

## – ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



తలుపుల, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో త్రిబుల్ ఇంజన్ తో ఏర్పాటైన ఎన్డీఏ ప్రభుత్వాన్ని వంద రోజులు పూర్తి అయిన తరుణంలో ప్రభుత్వం సరికొత్త కార్యక్రమాన్ని చేపట్టింది.. అందులో భాగంగా శనివారం రెండో రోజు తలుపుల మండల కేంద్రంలో స్థానిక మేజర్ పంచా యతీ కార్యాలయం నందు మన మంచి ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హాజర య్యారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడు తూ ఇది మంచి ప్రభుత్వం పేరుతో గ్రామస్థాయిలో పెద్ద ఎత్తున కార్యక్రమం చేపట్టడం జరుగు తుందన్నారు. ఈనెల 20 నుంచి 26 వరకు మంచి ప్రభుత్వ కార్యక్రమం ప్రతి గ్రామంలో నిర్వహిస్తా మని, 100 రోజుల్లో ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజ లలో తీసుకెళ్లాలని అధికారులకు, నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే తలుపుల మండలం ఓ ప్రత్యే క మండల ముగా కదిరి నియోజకవర్గం లో గుర్తు ఉంటుందని, పక్క జిల్లాలో మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి ఉన్న వారి రౌడీయిజానికి తరపున మండల ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా టీడీపీకి అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించిన ఓటర్లకు ప్రత్యేక ధన్య వాదాలు తెలుపు కున్నారు. గతంలో హంద్రీనీవా సుజల స్రవంతి అందిని సుశీల ద్వారా పనులు పూర్తి చేసి నీరు అందిస్తున్న ఘనత ముఖ్య మంత్రి చంద్ర బాబు కి దక్కు తుందని సూచిం చారు. హంద్రీనీవా పనులు మండలంలో నేటికీ అలాగే ఉండడంతో ఎన్డీఏ ప్రభుత్వం త్వరలోనే పనులు పూర్తి చేసి తలుపులు మండ లానికి నీటిని తీసుకొచ్చే బాధ్యత తీసుకోవడంతో పాటు మండల ప్రజలు చిరకాల వాంఛ తీరుస్తామని అన్నారు. ఎంపీడీవో తాసిల్దార్ వివిధ కార్యాల యంలో వస్తున్న మారుమూల ప్రజలు గ్రామస్తులను మర్యాదపూ ర్వకంగా మాట్లాడి వారి సమ స్యలను పరిష్కరించే విధంగా దిశగా ముందుకు వెళ్లాలని అధికారులను ఆదేశించారు. మహిళలకు దీపావళి నుంచి దీపావళి కానుక ఉచిత సిలిం డర్ల ను అందజేస్తా మని మహిళలకు వడ్డీ లేని రుణాలు అందజే స్తామన్నారు. అనంతరం పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వాల్మీకి పవన్ కుమార్ రెడ్డి, రామకృష్ణారెడ్డి జయరాంశెట్టి, మాజీ ఎంపీపీ ఆవుల మనోహర్ రెడ్డి మండల కన్వీనర్ ముబారక్, మేడ శంకర్, ఓబుల్ రెడ్డి, ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు, ఈవో పి ఆర్ డి శకుంతల, ఏపిఎం బాబ్జి, అధికారులు, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# జీవో నెంబర్ 85ను రద్దు చేయాలి

## – ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రభుత్వం విడుదల చేసిన జి ఓ 85 కి వ్యతిరేకంగా అనంతపూరు జిల్లాలో 55 ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ప్రభుత్వ వైద్యులు గత ఐదు రోజులుగా తమ విధులను బహిష్కరించి తమకు వ్యతిరేకంగా ఉన్న జిఓ నంబర్ 85 ని రద్దు పరచాలని పోరాడుతున్నారు. ఇందులో జిల్లాలోని 55 ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న 110 మంది ప్రభుత్వ వైద్యులు పాల్గొని జీవో నెంబర్ 85 రద్దు చేయాలని మరియు ఇతర సమస్యలైనటువంటి టైం బాండ్ ట్రైబల్ మరియు ప్రమోషన్లు , ట్రైబల్ మరియు ఎఫ్ డి పి అలవెన్స్ కొరకు మరియు 2020 బ్యాచ్ నోషనల్ ఇంక్రిమెంట్ కొరకు జిల్లా వైద్య ఆరోగ్య కేంద్రం నందు తమ నిరసనను శాంతియుతంగా వ్యక్తపరిచారు. ఈ నిరసన కార్యక్రమానికి ఏపిఎంఎల్టి జిల్లా సంఘం వారి మద్దతు తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ప్రభుత్వ అధికారులు ఒప్పుకునే వరకు చేస్తామని వారు ఒక ప్రకటనలో తెలిపారు . అసోసియేషన్ సభ్యులు శ్రీనివాసరెడ్డి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తహీనత బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్** : గర్భం దాల్చిన మహిళలు రక్తహీనత బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సిడిపిఓ ధనలక్ష్మి సూచించారు. అనంతపురం రూరల్ ఐదు సెక్టార్ పరిధిలోని రాజీవ్ కాలనీ పంచా యతీ పొట్టి శ్రీరాములు కాలనీ – 2 అంగన్వాడీ కేంద్రంలో శనివారం పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిడిపివో ధనలక్ష్మి, సూపర్వైజర్ జయశ్రీ, సర్పంచ్ ఆశాభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రక్తహీనత బారిన పడకుండా ఆకుకూరలు, కూరగాయలు వంటి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తరచూ తీసుకోవాలని సూచించారు. క్రమం తప్పకుండా కాల్షియం, ఐరన్ మాత్రలు వాడాలని తెలిపారు. ప్రసవ సమయానికి హెచ్ బి శాతం పెరిగేలా చూసుకోవాలన్నారు. పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని తెలిపారు. ముర్రు పాలలో వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందన్నారు. అనంతరం సామూహిక సంబంధాలు నిర్వహించారు. అనంతరం పోషకాహార మాసోత్సవాలపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం రాజేశ్వరమ్మ, ఎం ఎల్ హెచ్ పి ప్రభావతి, అంగన్వాడీ కార్యకర్తలు వరలక్ష్మి, హేమావతి, షహీన్ తాజ్, నిర్మల,ఆశ వర్కర్లు శ్రీవాణి, రాధిక, మాధవి, గర్భిణులు పాల్గొన్నారు

# భక్తులకు కుట్టు మిషన్లు, గ్రైండర్స్ పంపిణీ

పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీకాకుళం జిల్లాకు చెందిన శ్రీ సత్యసాయి భక్తులకు సత్యసాయి ట్రస్ట్ సభ్యులు కుట్టు మిషన్లు, గ్రైండర్స్ ను పంపిణీ చేశారు. పర్తి యాత్రలో భాగంగా శ్రీకాకుళం జిల్లా నుంచి దాదాపు 3500 మంది భక్తులు రెండు రోజులపాటు జరిగే ప్రతి యాత్రకు తరలివచ్చారు. శనివారం ఉదయం ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ సభ మందిరంలో సత్య సాయి ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్, సతీమణి హిమ వానిలు శ్రీకాకుళం జిల్లాకు చెందిన భక్తులకు కుట్టు మిషన్లను, గ్రైండర్లను అందజేశారు. అనంతరం శ్రీకాకుళంకు చెందిన సత్యసాయి భక్తులు సాయి కుల్వంత్ సభ మందిరంలో శ్రీ సత్య సాయి అష్టోత్తర శతనామావళి నిర్వహించారు.



# భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**హిందూపురం మేజర్ న్యూస్:** స్థానిక పట్టణం 9వ వార్డు పరిధిలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు తిరుపతి జిల్లా ఇంచార్జి పిడి పార్థసారథి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడవ విడత పాలనలో బాగంగా మొదటి 100 రోజుల మోదీ పాలనలో 15 లక్షల కోట్ల రూపాయలు వివిధ రకాల పెట్టుబడుల రూపంలో ,పథకాల రూపంలో ఇవ్వడం జరిగిందని.ముఖ్యంగా మౌలిక వసతుల కల్పనకు 3 లక్షల కోట్ల రూపాయలు, వ్యవసాయరంగంలో కనీస మద్దతు ధర 5% నుండి 12.7 % శాతానికి పెంచడం, రైతులకు పీఎం కిసాన్ 17 వ విడత 20 వేల కోట్ల రూపాయలు ఖాతాలకు బదిలీ చేయడం జరిగిందని సొంత ఇంటి కల సాకారం చేసేవిధంగా ఇల్లు లేని నిరుపేదలకు పీఎం ఆవాస్ యోజన పథకం కింద 3 కోట్ల గృహాలను మహిళలకు కేటాయించడం జరిగిందని దేశ వ్యాప్తంగా సెమి హై స్పీడ్ రైళ్లు వందే భారత్ సేవల విస్తరణ ,పంచాయతీరాజ్ లకు దేశవ్యాప్తంగా నిధులను మంజూరు చేయడం జరిగిందని, నూతన గ్రామీణ రహదారులకు నిధులు మంజూరు చేయడం, జాతీయ రహదారుల విస్తరణ, నూతన



గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారుల నిర్మాణమునకు ఆమోదం తెలిపి మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీఏ సర్కారుకు ప్రజాసంక్షేమ కార్యక్రమలకు అన్నివిధముల సహకరిస్తూ ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలియచేసి కరపత్రాలను అందచేశారు. ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీ అయిన బిజెపిలో సభ్యులుగా చేరాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ వెంకటశివప్ప, సీనియర్ నాయకులు శంకర్ ఉదయ్, నరసింహులు ,కార్తీక్ ,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు పేదలకు అందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## – ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికి కరపత్రాలను అందచేసిన టీడీపీ నాయకులు

**మడకశిర, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడి వందరోజులు అయినా సందర్భంగా పట్టణం లో16,17 వార్డులలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం స్థానిక టిడిపి నాయకులు, మహిళలు చేపట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఎమ్మెల్యే రాజు ,మాజీ ఎమ్మెల్సీ గుండుమల ఆదేశాల మేరకు స్థానిక పట్టణంలోని 16 ,17 వార్డులలో టిడిపి టిడిపి నాయకులు ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, అధికార యంత్రాంగం ప్రజల కోసం పనిచేయాలని, గత వైసీపీ ప్రభుత్వం రాజకీయ నాయకుల కోసం పని చేసిందని వారు తెలిపారు. సంక్షోభంలోకూడా రాష్ట్ర ప్రజలకు సంక్షేమం అందించి వంద రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు నాయుడు ప్రశంసలు అందుకున్నారన్నారని వారు తెలిపారు. ప్రభుత్వ పథకాలు పేదలకు అందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని. గత వైసిపి ప్రభుత్వం కూటమి పార్టీపై బురద చల్లె ప్రయత్నం చేస్తోందని వారు తెలిపారు . లబ్దిదారులకు అందవలసిన పెన్షన్ నగదు బ్యాంకులలో వేసి, పెన్షన్



వీడియోలు సృష్టించి పెన్షన్ పంపిణీ పై ప్రజలలో అపోహలు, సృష్టించడానికి ప్రయత్నించారన్నారని . వంద రోజుల్లోనే వృద్ధాప్య పెన్షన్ రూ 3 ,000 నుంచి రూ 4 వేలకు పెంచిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని వారు తెలిపారు .. దివ్యంగా పెన్షన్ ను 3 వేల నుంచి ఏకంగా.6 వేలకు పెంచి, శాశ్వత అంగవైకల్యం ఉన్నవారికి పెన్షన్ 5 వేల నుండి ఏకంగా 15 వేలకు పెంచి, ఇంటి వద్దకే ప్రతి నెల మొదటి తేదీ ఉదయాన్నే క్రమం తప్పకుండా పంపిణీ చేసిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని వారు తెలిపారు.. మెగా డీఎస్సీ ద్వారా 16, 400 పోస్టులు భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని,త్వరలోనే ఇసుక విధానాన్ని మెరుగుపరిచి 2019 కంటే తక్కువ ధరకే ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. సామాజిక భద్రత పెన్షన్లు గత రెండు నెలలుగా ఉద్యోగులు ఉదయాన్నే అందిస్తున్నారని ,ప్రభుత్వ ఉద్యోగులకు కూడా సకాలంలో జీతాలను ఇచ్చి వారిని ఆదుకున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాపు రామాంజినేయులు , ,మెప్మా ఆర్పీలు అఖిలమ్మ . శకుంతలమ్మ . సచివాలయ సిబ్బంది గిరి ,. రవి,. నాయకులు, . కార్యకర్తలు ,మహిళలు వరలక్ష్మమ్మ, రత్నమ్మ, శ్యామల,నాగమణి . తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హీ సేవపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

అమడగూరు, మేజర్ న్యూస్: స్వచ్ఛభారత్ ని స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 17నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు స్వచ్ఛత మీసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మండల హౌసింగ్ ఏఈ సుదర్శన్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం మండలంలో ని ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల కు స్వచ్ఛత మీసేవపై టెలివిజన్ ద్వారా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా హౌసిం గ్ ఏ ఈ సుదర్శన్ యాదవ్, ఆర్డబ్ల్యూఎస్ మండల కోఆర్డినేటర్ ఆది నారాయణ లు మాట్లా డుతూ స్వచ్ఛభారత్ ను స్ఫూర్తిగా తీసుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా స్వచ్ఛత మీసేవ కార్యక్రమం ద్వారా 15 రోజులు పాటు మండలంలోని అన్ని గ్రామాలలో పరిసర పరిశుభ్రత పాటించేం దుకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడు తుందన్నారు. విద్యా ర్థులు



తమ గ్రామాల లో తమ ఇంటి పరిసరాలలో పరిశుభ్ర పాటించి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యాన్ని సాధించాలన్నారు. అనంతరం టెలివిజన్ ద్వారా ప్రభుత్వం చేపట్టే స్వచ్ఛత మీ సేవపై అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో ఆర్డబ్ల్యూఎస్ వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఉపా ధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు.

# కార్యకర్త భౌతికకాయానికి నివాళులర్పించిన ఆలూరు సాంబశివరెడ్డి



గార్లదిన్నె మజర్ న్యూస్ : మండలం తలగాసిపల్లి గ్రామానికి చెందిన వైస్సార్సీపీ సీనియర్ కార్యకర్త సుబ్బారాయుడు అనారోగ్యంతో నిన్నటి రోజున మృతి చెందారు.విషయం తెలుసుకున్న అనంతపురం వైస్సార్సీపీ నేత ఆలూరు సాంబ శివారెడ్డి నాయకులతో కలసి భౌతికకాయనికి నివాళు లర్పించారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# "ఇది మంచి ప్రభుత్వం"



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బాలసముద్రం పంచా యతీలోని చంద్రబాబు నాయుడు కాలనీలో కదిరి నియోజవర్గం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదే శాల మేరకు శనివారం ఘనంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి 100 రోజులవుతున్న సంద ర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారులు ప్రతి ఇంటికి తిరిగి ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలు అతికించ డంతో పాటు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతు న్న పథకాల గురించి వివరించారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని అభివృద్ధి దశగా తీసుకెళ్తారన్న నమ్మకము కలిగించే విధంగా పాలన చేస్తు న్నారని 100 రోజుల లోని ప్రజలుకు నమ్మకం కల్పించి ప్రభుత్వంపై ప్రజలు అభినందనలు తెలుపుతున్నారన్నారు.ఈకార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఆంజనేయులు, విఆర్ఓ నజీర్, గణేష్, జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూ షణ, జనసేన మండల కన్వీనర్ కేవీ రమణ, మాజీ సర్పంచ్ గోవిం దు, క్లస్టర్ ఇంచార్జ్ పీజీ మల్లికార్జున, బూత్ కన్వీనర్లు సుబ్బయ్య, వెంకట రమణ, శంకర, వాల్మీకి అధ్యక్షుడు అశోక్, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పులికంటి నరసిం హులు, పులి మహేష్, పూజారి కిష్టన్న, వెంకటేష్, భాస్కర్ నాయక్, వేణుగోపాల్ నాయుడు నాగరాజు, మస్తాన్, సమర, అంజి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను కలసిన టిడిపి నాయకులు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : వందరోజుల ఎన్డీఏ పాలన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా అనంతపురము రూరల్ మం డలం కురుగుంట గ్రామంలో శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్స వానికి హాజరైన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను రాచానుపల్లి టిడిపి నాయకులు వై.మంజు పూలమొక్కను అందచేసి మర్యాదపూర్వకంగా కలిశారు.



# ముస్లింల స్మశాన వాటికకు రెండు ఎకరాల స్థలం కేటాయించండి..

పుట్టపర్తి మేజర్ న్యూస్: పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ముస్లింల స్మశాన వాటికకు రెండు ఎకరాల స్థలం కేటాయించాలని ముస్లిం మైనారిటీలు పుట్టపర్తి తహసిల్దార్ అనుపమ కు వినతిపత్రం అందజేశారు. శనివారం టిడిపి రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో పలువురు ముస్లిం మైనారిటీ నాయకులు తహసిల్దార్ ను కలసి వినతి పత్రం అందజేశారు. పుట్టపర్తి పట్టణ సమీపంలో ముస్లిం మైనార్టీల స్మశాన వాటిక కోసం స్థలాన్ని కేటాయించాలని, పట్టణ సరిహద్దు లో అనువైన స్థలం లేనందున ముస్లిం మైనారిటీలు మృతి చెందితే అంతక్రియలు నిర్వహించడానికి ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు స్పందించి ముస్లిం మైనారిటీలకు స్థలం కేటాయించా లని కోరారు. కార్యక్రమంలో మాజీ పుడా చైర్మన్ కడియాల సుధాకర్ నాయుడు, పుట్టపర్తి పట్టణ టిడిపి కన్వీనర్ రామాంజనేయులు, మనోహర్ తదితరులు ఉన్నారు.



# వసతి గృహ నిర్వహణపై ఎమ్మెల్యే అసంతృప్తి

## – కొత్త చెరువులో త్వరలో అన్న క్యాంటీన్ ప్రారంభం..



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని ఎస్సీ వసతి గృహ నిర్వహణపై పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం ఉదయం వసతి గృహాన్ని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర పరిశీలించారు. వసతి గృహంలోని పైకప్పుల పెక్కులు ఊడి ప్రమాద౯కరంగా ఉండగా వాటిని పరిశీలించి నిర్వహణ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వంటగదిని, మరుగుదొడ్లను పరిశీలిం చారు. వసతి గృహం లోని విద్యార్థులకు అవసరమైన మరుగుదొడ్ల నిర్వహణలో అధికారుల వైఫల్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాల్సిన సిబ్బంది వాటి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం పై ఆందోళన వ్యక్తం చేస్తూ సంబంధిత వార్డెన్ పై అసంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా వసతి గృహం ఎదురుగా కల ప్రధాన రహదారిపై చెత్తాచెదారం పేరుకుపోయి అపరిశుభ్రంగా మారగా మున్సిపల్ అధికారులు తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సంబంధిత వసతి గృహ అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ వసతి గృహ ఆవరణాన్ని శుభ్రంగా ఉంచాలని, విద్యార్థులు స్నానాలు చేసే ప్రాంతం పాచి పట్టి అపరిశుభ్రంగా మారగా ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారంటే ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం రెండు రోజుల క్రితం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు ఎమ్మెల్యే పల్లె సింధూర అల్పాహారం తీసుకున్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన మెప్మా అర్బన్ మార్కెట్ స్టాల్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న వస్తువులను ఎమ్మెల్యే కొనుగోలు చేశారు. పుట్టపర్తి పట్టణంలోని మహిళలు అర్బన్ మార్కెట్ స్టాల్ ను వినియోగించుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో అన్నా క్యాంటీన్ లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందులో భాగంగా త్వరలో మండల కేంద్రమైన కొత్త చెరువులో అన్న క్యాంటీన్ ప్రారంభించడం జరుగుతుందన్నారు. అనంతరం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ పాలనలో ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్లను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మూసి వేయించిందని, పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్లను మూసివేయుంచడం వారి పాలనకు నిదర్శనం అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు, ఆసుపత్రులకు వచ్చే వారికి అన్నా క్యాంటీన్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద తో పాటు పబ్లిక్ హెల్త్ డిఈ నరసింహమూర్తి, టిడిపి నాయకులు రామాంజనేయులు, మహమ్మద్ రఫీ, సామకోటి ఆదినారాయణ,శ్రీరామ్ రెడ్డి ఉన్నారు.

# విద్యార్థి అనారోగ్యానికి కారణమైన డాక్టర్ పై విచారణ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఇంజక్షన్ వల్ల విద్యార్థి అనారోగ్యానికి కారణమైన డాక్టర్ పై డిఎంహెచ్ఓ విచారణ చేపట్టారు. ఆ వెంటనే మెమో జారీ చేసిన డీఎంహెచ్ఓ. అనంతపురం పట్టణంలోని సంగమేష్ నగర్ లో తన ఇంటి వద్దనే చికిత్సలు అందిస్తున్నటువంటి రిటైర్డ్ డాక్టర్ సుహాసిని వద్దకు ఆ దగ్గర్లోనే ఉంటున్నటువంటి మానిరేవు గ్రామం కళ్యాణ్ దుర్గం మండలం కు చెందిన ప్రవీణ్ కుమార్21 అనే విద్యార్థి జ్వరంతో చికిత్స కోసం వెళ్లగా ఇంజక్షన్ వేసినట్టు అది వెంటనే ఇన్ఫెక్షన్ షో కి కాలు దెబ్బతినట్లు వివిధ మాధ్యమాల ద్వారా డి ఎం హెచ్ ఓ కు తెలియడంతో వెంటనే విచారణ చేపట్టడం జరిగింది. ఈ క్రమంలో స్థానిక మాధురి ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న విద్యార్థిని పరామర్శించి వారి తల్లిదండ్రుల దగ్గర పూర్తి విషయాలు తెలుసుకోవడం జరిగింది, అనంతరం మాధురి ఆసుపత్రి లో చికిత్సలు అందిస్తున్నటువంటి డాక్టర్ మాధవరావు ని కలిసి విద్యార్థి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీయడం జరిగింది, అనంతరం విద్యార్థి అనారోగ్యానికి కారణమైనటువంటి డాక్టర్ సుహాసిని ఇంటి వద్దకు వెళ్లి జరిగిన విషయాలపై విచారణ చేపట్టడం జరిగింది. ఆ వెంటనే డాక్టర్ సుహాసిని కి మెమో అందజేసి 24 గంటల్లో వివరణ ఇవ్వాలని కోరడం జరిగింది. వివరణ అనంతరం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఒక ప్రకటనలో డిఎంహెచ్ఓ తెలియజేశారు.



విద్యార్థి ఆరోగ్యం కోసం తక్షణ చర్యగ మాధురి ఆసుపత్రి నందు చికిత్సలకు అయ్యేటువంటి ఖర్చు మొత్తాన్ని భరించాలని ఆదేశించగా అందుకు వారు అంగీకరించారు, ప్రస్తుతం చికిత్సలు అందిస్తున్నటువంటి మాధురి ఆసుపత్రి డాక్టర్ మాధవరావు విద్యార్థి ఆరోగ్యం పట్ల భరోసా ఇచ్చారు, ఇప్పటికే శాస్త్ర చికిత్సలు జరిపినట్టు తొందరలో కోల్కొంటాడని డాక్టర్ తెలియపరిచారు. అయితే విద్యార్థి అనారోగ్యానికి కారణమై డాక్టర్ సుహాసినిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎంహెచ్ఓ గారు ఒక ప్రకటనలో తెలిపారు, అలాగే ఏ డాక్టర్ అయినా డీఎంహెచ్ఓ అనుమతి లేనిదే వైద్య చికిత్సలు అందించడానికి వీల్లేదని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి డాక్టరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని డిఎంహెచ్ ఓ తెలిపారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి – ఎస్సై

చిలమూత్తరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండల కేంద్రంలోని శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎస్సై మునీర్ అహ్మద్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సంస్థలపై ప్రత్యేక నిఘా ఉంటుందని, విద్యార్థులను సరైన మార్గంలో నడపల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉంటుందన్నారు. చెడు వ్యసనాలకు విద్యార్థులు బానిసలవ్వద్దని, రాగింగ్, యూటీజింగ్, మైనర్ డ్రైవింగ్, బైక్ స్టంట్ లు, మత్తు పదార్థాల సేవించడం వంటింవి చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు.



మండల కేంద్రంతో పాటు పాఠశాలలోను కెమరాలు ఉన్నాయని, వాటిని నిత్యం పర్యవేక్షణ చేస్తుంటామని, పోలీస్ వారి కంటపడితే చట్యరిత్య చర్యలు ఉంటాయన్నారు. ఆకతాయులు పాఠశాల వద్ద చేరితే కఠిన చర్యలు, మొబైల్, సోషల్ మీడియా, టీవీ ల ప్రభావంతో పెడదోవ పట్టొదని, సైబర్ నేరాలతో విద్యార్థిని, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు.



# ఎస్కేయూ క్యాంపస్‌ను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దిన ఎస్ఎన్ఎస్ వాలంటీర్లు

**– అభినందించిన యూనివర్శిటి రిజిస్ట్రర్ ప్రొ.ఈ.రమేష్, రెక్టర్ ప్రొ.జి.వెంకటరాముడు**

**అనంతపురము మేజర్ న్యూస్ :** స్వచ్ఛతాహి సేవ 2024లో భాగంగా యస్కెయు కాలేజీ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ యన్ యస్ యస్ యూనిట్ –1ఆధ్వర్యంలో శనివారం కళాశాల క్యాంపస్ ఆవరణంలో విద్యార్థులు ప్లాస్టిక్ సేకరించి మొత్తం ఆవరణాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దారు. యూనివర్శిటి రిజిస్ట్రర్ ప్రొ.ఈ.రమేష్, రెక్టర్ ప్రొ.జి.వెంకట రాముడు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వచ్ఛతా హీ సేవలో భాగంగా సుమారుగా 15 కేజీల ప్లాస్టిక్‌ను కళావాల ఆవరణంలో సేకరించిన విద్యార్థులను అభినందించారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యస్ కె యు యన్ యస్ యస్ కోఆర్డినేటర్ డా. డి. మురాలదర రావు ,కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. జి .సోమశేఖర్ , యన్ వై కె సభ్యులు జీవన్ కుమార్, ఎన్ఎస్‌యస్ పిఓ పి. సత్య సౌమ్య, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# పరిగి మండల వ్యాప్తంగా “ఇది మంచి ప్రభుత్వం” కార్యక్రమం



పరిగి, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పరిగి మండంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎస్ ఎన్ గోవింద్ రెడ్డి మాజీ జెడ్పిటిసి సూర్యనారాయణ సర్పంచ్ బాలాజీ డీఎస్ఎ ల్ శ్రీనివాసులు, ఎంఈఓ లక్ష్మీదేవి, పంచాయతీ సెక్రెటరీ అరుణ పాల్గొన్నారు. అనంతరం మాజీ జెడ్పిటిసి సూర్యనారాయణ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వంద రోజుల్లో అవ్వా, తాతలకు నెలకు రూ.4వేలు పింఛన్, దివ్వాంగులకు నెలకు రూ.6 వేలు అందిస్తున్నామని తెలిపారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేసి ప్రజల ఆస్తుల భద్రత కల్పించామని పేర్కొన్నారు. నిరుద్యోగుల కోసం మెగా డీఎస్సీ ప్రకటన, అనేక మంది పేదల ఆకలి తీర్చుతున్న అన్న క్యాంటీన్‌ల ఏర్పాటు జరిగిందన్నారు. రైతుల వద్ద నుంచి ధాన్యం సకాలంలో కొనుగోలు చేసి ఆదుకున్నామని వరదల సమయంలో సహాయక చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం అన్నివిధాలా చర్యలు చేపడుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# చేనేత నాయకుల ప్రత్యేక సమావేశం

యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం చిన్న వేపమాను వీధి శివాలయం సమీపంలో శనివారం చేనేత కార్మికుల సమస్యలపై జాతీయ చేనేత ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ మామిళ్ల నారాయణస్వామి ఆధ్వర్యంలో చేనేత కార్మికులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నేత కార్మికులు అనుభవిస్తున్న వివిధ సమస్యలు వాటి పరిష్కారం మార్గం, ప్రభుత్వం నుండి మంజూరైన వివిధ పథకాలు, వాటి అమలు తీరు క్షేత్రస్థాయిలో ప్రతి నేత కార్మికుడికి అందించాల్సిన బాధ్యత అందరి గురుతర బాధ్యతగా భావించాలన్నారు. తమ సమస్యల పరిష్కారానికై సోమవారం యాడికి తహశీల్దార్ కార్యాలయం ఆవరణ యందు ధర్నా నిర్వహించనున్నట్లు, స్వచ్ఛందంగా చేనేత కార్మికులు ఈ ధర్నాలో పాల్గొనాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ చేనేత ఐక్యవేదిక మండల కన్వీనర్ కోదండరావు, హాజీ పీర, చారగుండ్ల నరసింహ, పి రామాంజనేయులు, వెంకటేష్, కృష్ణ ప్రసాద్, వాసుదేవ్, చంద్రశేఖర్, రామకృష్ణ తదితర చేనేత కార్మికులు పాల్గొన్నారు.



## జాబ్‌మేళాను నిరుద్యోగ యువత

# సద్వినియోగం చేసుకోవాలి

### – ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



కదిరి, మేజర్‌న్యూస్ : కదిరి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఈ నెల 24 సిల్క్ డెవలెప్‌మెంట్ వారు నిర్వహిస్తున్న జాబ్‌మేళాను కదిరి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత సద్వి నియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పిలుపు నిచ్చారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలన పూర్తి అయిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటి సీఎం పవన్‌కళ్యాణ్‌కు, బీజేపీ నాయకులు ఆలోచనలకు అనుగుణంగా పూర్తి స్థాయిలో అభివృద్ధి, సంక్షేమం అమలు చేస్తున్నట్లు తెలిపారు. గత ఎన్నికల సమయంలో యువత, నిరుద్యోగులు తమపై నమ్మకం, విశ్వాసం ఉంచి తమకు మద్దతు పలికారని, యువత బంగారు భవిష్య త్తుకల్పించే బాధ్యత ఉందని, అందుకే పెద్ద ఎత్తున ఈ జాబ్‌మేళా కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని, అందులో భాగంగానే కదిరిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిగ్రీ, డిప్లమా, బి.టెక్,ఐటిఐ, డి.ఫార్మసీ కోర్సులు పూర్తి చేసిన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీనిపై టిఎన్‌ఎస్‌ఎఫ్, తెలుగు యువతనాయకులు జాబ్‌మేళాపై విస్తృత ప్రచారంచేసి, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు పొందేలా చూడాలనికోరారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ జాబ్ మేళా కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు సల్మాన్, రోషన్, రాజశేఖర్,లోకేష్ నాయుడు, ప్రవీణ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లపై రాహుల్ వ్యాఖ్యలు ఆక్షేపణీయం...

### – అనంత నగరంలో భాజపా నిరసన




**అనంతపురం మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో అమెరికా లోని వాషింగ్టన్లో ఎస్సీ ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రద్దు పరుస్తామని చెప్పడంపై భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఈ వ్యాఖ్యలను చాలాతీవ్రంగా ఖండించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుపాటి పురందరేశ్వరి ఆదేశాల మేరకు బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపి శ్రీనివాస్ సూచనలతో బిజెపి అనంతపురం జిల్లా అధ్యక్షుడు సంధిరెడ్డి శ్రీనివాస్ సూచన మేరకు బిజెపి ఓబిసి మోర్చా అనంతపురం జిల్లా అధ్యక్షుడు ఎల్ నాగేంద్ర ఆధ్వర్యంలో అనంతపురం టవర్ క్లాక్ సర్కిల్లో నిరసన తెలిపారు. 2024 సార్వత్ర ఎన్నికల్లో బిజెపి పార్టీ రిజర్వేషన్లు ఎత్తివేస్తాదని దుష్ప్రచారం చేసి అధికారంలోకి రావాలని ప్రయత్నం చేశారు. ఆదే రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో తాము అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఎత్తివేస్తామని చెప్పడంపై కాంగ్రెస్ ముసుగు తొలగిపోయిందన్నారు. గతంలో నెహ్రూ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మండల్ కమిషన్ను రద్దు పరిచారు తర్వాత ఇందిరా గాంధీ వచ్చిన తర్వాత కాకా కలేకర్ కమిషన్ కూడా బుట్టదాకలు చేసి చెత్త బుట్టలో వేసారు ఏదైతే ఎస్సీ ఎస్టీ ఓబిసీల రిజర్వేషన్ల మీద భారతీయ జనతా పార్టీకి స్పష్టత ఉంది కానీ కాంగ్రెస్కు వారి నాయకులకు మాత్రం స్పష్టత లేదని కళ్ళకు గంతలు కట్టినట్టు కనబడుతోంది. కావున ప్రజలంతా కూడా భారతీయ జనతా పార్టీకి మూడోసారి అధికారం పట్టం కట్టారని ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు యల్ నాగేంద్ర తెలియజేశారు. కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ లలిత్ కుమార్ బిజెపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ లక్ష్మీదేవి బిజెపి సీనియర్ నాయకులు అల్లాడి రామచంద్రయ్య , బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు శింగరి లక్ష్మీనారాయణ, ఓబిసి మోర్చా జోనల్ ఇంచార్జ్ వై రామాంజనేయులు , యువ మోర్చా జోనల్ ఇంచార్జ్ , సూర్య ప్రకాష్ సోషల్ మీడియా కో కన్వీనర్ అశోక్ బిజెపి సీనియర్ నాయకులు చలపతి మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మల్లేశ్వరి స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ చంద్రకళ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అనంత కుమారి, ఎస్టి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కేశవ నాయక్ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఇలియాజ్ , బిజెపి జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ గౌతమ్ బిజెపి ఓబీసీ మోర్చా, ప్రధాన కార్యదర్శులు శివ రుద్రయ్య శివ సంజీవ రాయుడు జిల్లా ఉపాధ్యక్షులు శివ ప్రసాద్, గంగాధర్, వెంకప్ప, దిలీప్ రాజా, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ కన్వీనర్ చెన్న రంగనాయకులు, ఓబిసి మోర్చా ఐటీ సెల్ కన్వీనర్ మంజునాథ్ గౌడ్, ఓబిసి జిల్లా కోశాధికారి హరీష్ జిల్లా కార్యదర్శిలు గణేష్, మురళీకృష్ణ,జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ ప్రవీణ్ కుమార్ బిజెపి తాడిపత్రి మండల ప్రధాన కార్యదర్శి కృష్ణమోహన్ నాయకులు పాల్గొన్నారు.

# 100 రోజుల పాలనపై ఇంటింటా కరపత్రాల పంపిణీ



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన పూర్తి అయిన సందర్భంగా.. వంద రోజుల్లో రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని పట్టణం లోని 23వ వార్డు టిడిపి ఇంచార్జ్ యన్ .వినయతుల్లా వివరించారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాలు మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని 23 వార్డులో కొనసాగించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ.. ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కర్లను స్టిక్కర్లను ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎన్. ఆసిఫ్ అలీ ఖాన్ ఇతర నాయకులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండలం ఆకుతోటపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, స్వచ్ఛాతాహిసేవ, ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ శనివారం పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యే సి.సి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం స్వచ్ఛతాహీసేవలో భాగంగా ప్రజలతో కలసి ఎమ్మెల్యే మొక్కలు నాటారు. తదనంతరం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఇంటింటికి కరపత్రాలను, స్టిక్కర్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గురు, ఎంపీడీవో పుల్లయ్య, తహాశీల్దార్ మోహన్‌కుమర్, మండల జెఈ, డిఈ, గ్రామపెద్దలు,పంచాయితీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే విమర్శలపై మండిపడ్డ సిమెంట్ పోలన్న



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి మీడియా సమావేశంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై చేసిన విమర్శలపై తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నగర అధ్యక్షులు వడ్డే సిమెంట్ పోలన్న తీవ్రస్థాయిలో మండిప డ్డారు. శనివారం ఆయన మీడియా సమావేశం లో మాట్లాడారు. వంద రోజుల్లోనే 100 పథకాలకు శ్రీకారం చుట్టిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వాదన్నారు. పింఛన్ పథకాన్ని ఒకేసారి రూ.4వేలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనన్నారు. అలాగే ప్రభుత్వం రాగానే డీఎస్సీపై తొలి సంతకం చేసి వేల ఉద్యోగాలకు శ్రీకారం చుట్టింది ఎన్డీయే ప్రభుత్వం కాదా ! అని ప్రశ్నించారు. పేదవాడికి రూ.5లకే అన్నం పెడుతున్న అన్నా క్యాంటీన్లు ఇలా చెప్పుకుంటూ పోతే.. అనేక పథకాలు 100 రోజుల్లో చేశారన్నారు. మీ ఐదేళ్ల వైసీపీ హయాంలో ఏమీ చేసింది లేదన్నారు. అనంతలో ఒకేసారి నాలుగు అన్నా క్యాంటీన్లను ప్రారంభించారని, డ్రైనేజీలను శుభ్రం చేయిస్తూ.. అనంతను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముందుకెళు న్నారన్నారు. ప్రజల మన్నలను పొందుతున్న దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్‌పై లేనిపోని విమర్శలు చేయడం తగదన్నారు. ఎన్డీయే ప్రభుత్వానికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక.. లేనిపోని విమర్శలు చేయడం సరికాదని మాజీ ఎమ్మెల్యే అనంతకు హితవు పలికారు.

## స్వచ్ఛత దిశగా ప్రతి ఒక్కరూ అడుగులు వేద్దాం

### – ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

కదిరి టౌన్, మేజర్ న్యూస్: స్వచ్ఛత దిశగా ప్రతి ఒక్కరూ అడుగులు వేద్దామని స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రజ లకు పిలుపు నిచ్చారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపల్ కార్యా లయం నందు జండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే స్థానికులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించి స్వచ్ఛ తాహీ సేవా కార్యక్రమాలపై అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటిం చడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనాన్ని సాగించవ చ్చునన్నారు. పారిశుద్ధ్య నిర్వ హణలో ప్రతి ఒక్కరూ సహకరించాలని, వ్యర్థాలను ఇష్టా రాజ్యంగా పడేయ వద్దని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులు వచ్చినప్పుడు వారికి అందజేయాలన్నారు. ఎన్జీవోలకు,పొదుపు సంఘాల మహిళలకు. యువతకు ఈ కార్యక్రమంపై అవగా హన కల్పించారు. గ్రీన్ అంబాసిడరుపై అదికారులతో వివిధ పథకాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, టిడిపి నాయకులు, వాల్మీకి స్కూల్ అధినేత పవన్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, కౌన్సిలర్ రంగారెడ్డి, మున్సిపల్ ఉద్యోగులు, విద్యార్థులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.












BCCI
DULEEP








THE ANDHRA CRICKET ASSOCIATION


## త్వరితగతిన ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు

# అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం మేజర్ న్యూస్ :** త్వరితగతిన ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ కింద హౌసింగ్ లబ్ధిదారులకు అవగాహన సదస్సులలో భాగంగా మన ఇల్లు మన గౌరవం అనే అంశంపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం అనే క్యాంపెనింగ్ చేపట్టడం జరుగుతోందని, ప్రజా వేదిక కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు. వికసిత్ అనంత కింద గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజా వేదిక కార్యక్రమంలో 100 రోజుల గవర్నెన్స్, ఇది మంచి ప్రభుత్వం, స్వచ్ఛత హి సేవ, సాయిల్ హెల్త్ కార్డులు, సిసిఆర్సి కార్డుల పంపిణీ, లబ్ధిదారులకు ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ, పోషణ్ మహా కార్యక్రమం అన్ని చోట్లా నిర్వహించాలని సూచించారు. హౌసింగ్ పరిధిలో పేదలకు ఇల్లు కట్టించడంపై అధికారులు 100 శాతం ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి స్టేజీలో వార్డ్ అమినిటీ సెక్రటరీ లబ్ధిదారులకు అవగాహన కల్పించడం చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు మండల స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ఇళ్ల నిర్మాణంపై దృష్టి సారించాలని, ఎంపీడీవోలు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సహకారం అందించాలన్నారు. ప్రతి ఇంటి నిర్మాణాన్ని పరిశీలించాలని, లబ్ధిదారులతో మాట్లాడాలని ఇళ్లతోపాటు మరుగుదొడ్లను కూడా గ్రౌండ్ చేసి నిర్మాణం చేపట్టాలన్నారు. వందరోజుల లక్ష్యం కింద జిల్లాకు 2,835 ఇళ్ల నిర్మాణం చేపట్టాలని లక్ష్యం కేటాయించగా, ఇప్పటివరకు 1,390 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడం పట్ల హౌసింగ్ పీడీని జిల్లా కలెక్టర్ అభినందించారు. మిగిలిన వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పీఎంఏవై అర్బన్, పీఎంఏవై గ్రామీణ్ లో భాగంగా మొదలుకాని ఇళ్ల నిర్మాణాలను వెంటనే మొదలు పెట్టాలని, సంబంధిత నియోజకవర్గ స్థాయి ప్రత్యేక అధికారి మండల ప్రత్యేక అధికారులు, హౌసింగ్ అధికారులతో సమావేశం నిర్వహించాలని, నిర్మాణాలను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి శైలజ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ భాష, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ఎస్డిసిలు శిరీష, కరుణ కుమారి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, పిఆర్ ఎస్ఈ కెవికెవి ప్రసాద్, డ్వామా పిడి విజయలక్ష్మి, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఏపీఎమ్ఐపిపిడి రఘునాథరెడ్డి, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కిషోర్ రెడ్డి, హౌసింగ్ డిఈ కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కోసం

# గ్రామ పంచాయతీలకు నిధులు ఇచ్చాం

### ప్రజా సంక్షేమ పాలనకు వంద రోజులు

### ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే అమిలినేని



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజలకు చేరువగా ఉండి ప్రజా పాలనతో వంద రోజులు పూర్తి చేసుకున్నందుకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంను అనంతపురం జిల్లా శెట్టూరు మండల బొచ్చుపల్లి గ్రామంలో ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించి, ఎన్డిఎ కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం పాంప్లేట్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ ప్రజలు గ్రామ సచివాలయాల పేరుతో గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా మొండి చేయి చూపారని, నేడు 100 రోజుల్లోనే పంచాయతీలకు నిదులిచ్చి గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ఇప్పటికే చాలా చోట్ల వైసీపీ నాయకులు పంచాయతీ నిధులు నొక్కేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. గత ఐదేళ్లలో పంచాయతీ సర్పంచులకు మొండి చేయి చూపితే కూటమి ప్రభుత్వం వైసీపీ సర్పంచులు ఉన్నా కూడా నిధులు ఇచ్చారు.. ఎంతో నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను కూటమి ప్రభుత్వం నిలుపుకుంటూ ముందుకు సాగుతోంది. గత వైసీపీ ప్రభుత్వం వంద రోజుల్లో కేవలం 250 రూపాయలు పింఛన్ పెంచారు.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెలలోనే పెంచిన పింఛన్ మొత్తంతో పాటు మాట ఇచ్చిన విధంగానే మొదటి నెల 7000 రూపాయలు అందించి మాట నిలబెట్టుకున్నారు.. గత వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగులకు నెల రోజుల పాటు వేతనాలు వేసేవారు, ఇప్పుడు ఉద్యోగులకు నెల మొదటి రోజునే అందుతున్నాయి. ప్రజా పాలనలో వంద రోజుల్లోనే నిరుద్యోగులకు మెగా డీఎస్సీ, వరదలతో అతలాకుతలమైన మన రాష్ట్రంలో ప్రజలకు అందుబాటులో ఉండి వారిని అన్ని విధాలుగా ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విజయం సాధించడం, గత వైసీపీ ప్రభుత్వం కొనుగోలు చేసిన దాన్యానికి బకాయిలు చెల్లించి రైతులను ఆదుకోవడం, ఇక దీపావళి నాటికి ఉచిత గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని, మహిళకు ప్రతి నెల 1500 రూపాయలు పథకం కూడా త్వరలో ప్రారంభిస్తారని, కలియుగ వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదం లడ్డులో జంతువుల కొవ్వుతో చేసిన నెయ్యి వాడి అపవిత్రం చేశారు అంటే కేవలం కాసులకు కక్కుర్తి పడి నాటి వైసీపీ నాయకులైన వైవీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డిలు ఇలాంటి దుర్మార్గానికి పాల్పడ్డారు. రాబోవు రోజుల్లో బీటీపీ కాలువ పూర్తి చేయడం, గ్రామాలకు రోడ్లు వేయడం, గ్రామాల్లో మౌళిక వసతులు కల్పించి, గ్రామంలోని ప్రతి ఇంటికి కుళాయి వేయించి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం.. రైతులకు సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు, రైతులకు ఇన్పుట్ సబ్సిడీలు అందించి అన్ని రకాలుగా ఆదుకుంటాం.. అధికారులు మీ సమస్యలు తీర్చేందుకు కచ్చితంగా పనిచేస్తారు. గత వైసీపీ మంత్రి ఇక్కడి కాంట్రాక్టర్ల నుంచి 5000 మొదలుకుని లక్షల్లో వసూలు చేసి ఇక్కడి నుంచి తరలిపోయింది. మనది అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని, నియోజకవర్గం అభివృద్ధి బాటలో నిలుపుతామని, ప్రజలకు ఈ వంద రోజుల్లో చేసిన మంచిని తెలిపేందుకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. సాగు చేసుకునే రైతులకు సబ్సిడీ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యామ్నాయ పంట విత్తనాలు ఉలవలను పంపిణీ చేసి, కౌలు రైతులకు ధ్రువీకరణ పత్రాలను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అందజేశారు.

# క్రాప్ బుకింగ్ చేయించిన ప్రతి రైతు ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించాలి

### -మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప.



**మడకశిర, మేజర్ న్యూస్:** ఖరీఫ్ సీజన్లో ఈక్రాప్ కింగ్ చేయించిన ప్రతి రైతు ఈ కేవైసీ తప్పనిసరి చేయించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి తిమ్మప్ప రైతులను కోరారు . మండల పరిధిలోని దిగువచ్చంపల్లి గ్రామంలో శనివారం రాత్రి ఈశ్వరప్ప అనే రైతు వద్దకు తానే స్వయంగా వచ్చి ఈ కేవైసీ చేయించారు. ఈ కేవైసీ చేయడం ద్వారా ప్రభుత్వం నుంచి వచ్చేఇన్పుట్ సబ్సిడీ, ఇతర పథకాలు రైతులకు నేరుగా అందుతాయి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చందకచెర్ల పంచాయతీ వ్యవసాయ అధికారిని అనిత, గ్రామ రైతులు ఈశ్వరప్ప, రామలింగప్ప, సిద్ధ గంగప్ప, అశ్వత్ నారాయణ, శశి తదితరులు పాల్గొన్నారు.



## గాజుల నారాయణస్వామికి

# ఘన నివాళులు..

### ఆకట్టుకున్న శకుని నాటకం..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నాటక రంగానికి విశేష సేవలు అందించి.. ఎంతో మంది కళాకారుల అభ్యున్నతికి కృషి చేసిన గాజుల నారాయణ స్వామి సేవలను పలువురు వక్తలు కొని యాడారు. శనివారం గా జుల నారాయణస్వామి జయంతి కార్యక్రమాన్ని లలిత కళా పరిషత్ లో ఘనంగా నిర్వహించారు. జయంతి కార్యక్రమానికి లలి త కళా పరిషత్ అధ్యక్షులు గాజుల వెంకట సుబ్బయ్య అధ్యక్షత వహించారు. లలిత కళా పరిషత్ కార్యదర్శి గాజుల పద్మజ పిలుపుమేరకు పలువురు కళాభిమానులు హాజరై నారాయణస్వామి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం నిర్వహించిన శకుని నాటకం ఎంతగానో ఆకట్టుకుంది.

# ఘనంగా సంకష్టహర చతుర్థి





**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** భాద్రపదమాసం బహుళ చవితిని పురస్కరించుకొని శనివారం అనంతపురం 3వరోడ్డు శ్రీ షిరిడి సాయి మందిరములో శ్రీ సంకష్టహర చతుర్థి వ్రతము నిర్వహించారు. అదేవిధంగా మొదటి రోడ్డు శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయం లో వినాయక స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# శ్రీ నారాయణ గురు వర్ధంతి



**కదిరిటౌన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి అంపావతిని గోవిందు స్వగృహం వద్ద శనివారం కేరళ సామాజిక తత్వవేత్త శ్రీ నారాయణ గురు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఆయన చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం అంపావతిని గోవిందు మాట్లాడుతూ శ్రీ నారాయణ గురు తిరువనంతపురం సమీపంలోని చంప లాంతి గ్రామంలో జన్మించారని తెలిపారు. ఆయన మేనమామ కూతుర్ని వివాహం చేసుకొని ఆ తర్వాత చెప్పా పెట్టకుండా వదిలేసి దక్షిణ భారతదేశ మంతా పర్యటించి పేదరికంతో సహ జీవనం చేశాడన్నారు. వేదాలను ఉపనిషత్తులను ఖురాన్, బైబిల్, ఔ పోషణన పట్టాడని తెలిపారు. సంఘుసంస్కర్తల్లో భిన్నమైన వ్యక్తి అని వివరించారు. నిశ్శబ్ద భారతీయ విప్లవ కారుడు, సామాజిక తత్వవేత్త, యోగి, మహా జ్ఞాని, శ్రీ నారాయణ గురు అని వివరించారు. కార్యక్రమంలో హరి ప్రసాద్, ఖాదర్బాషా, రమణ, విగ్నేష్ లోకేష్, శ్రీనివాసులు, లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.